


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 277, పేజీలు - 09

శుక్రవారం, జనవరి 19, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎంపీ టిక్కెట్ల కోసం

# బీజేపీలో పోటీ

### - సీనియర్ నేతలు సర్దుకుపోవడం కష్టమేనా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర బీజేపీలో అప్పుడే ఎంపీ టికెట్ల కోసం నేతల మధ్య లొల్లి మొదలైంది. కరీంనగర్, మహబూబ్ ననగర్, మల్కాజ్గిరి, జహీరాబాద్ , చేవ్ళె నియోజకవర్గాల్లో నేతల మధ్య పోటీ నెలకొన్నది. కరీంనగర్లో సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కు తిరిగి టికెట్ ఇవ్వద్దంటూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి గతంలో సన్నిహితుడనే ముద్రపడ్డ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, ఆ నియోజకవర్గానికి చెందిన మరో సీనియర్ నేత సుగుణాకర్ రావుతో పాటు స్థానిక నేతలు కొందరు ఇటీవల ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి సంజయ్ ఓడిపోయినందున తిరిగి పార్లమెంట్ టికెట్ ఆయనకు ఇవ్వొద్దనేది అక్కడి అసమ్మతి నేతల డిమాండ్. ఇక్కడి నుంచి పోటీకి ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన రాష్ట్ర బీజేపీలోని ఓ కీలక నేత ప్రయత్నాలు ప్రారంభించారు.

### మల్కాజిగిరి టికెట్ కోసం సీనియర్ నేతల పోటీ

మల్కాజిగిరి టికెట్ కోసం నేతల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పార్టీ మధ్య ప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మురలీధర్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బీసీ నేత తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ ఇలా ఎవరికి వారే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈసారి ఇక్కడి నుంచి పోటీ చేసేది నేనే అంటూ ఎవరికి వారు ప్రచారం చేసుకోవడంతో క్యాడర్లో అయోమయం నెలకొంది. తాజాగా రాష్ట్ర బీజేపీ మరో కీలక నేత ఈటల రాజేందర్ కూడా కూడా నేను సైతం అంటూ బహిరంగంగానే ప్రకటించడంతో మల్కాజిగిరి టికెట్ పోరు కమల దళంలో ఆసక్తికరంగా మారింది. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మిగతా వారు అసంతృప్తికి గురవుతారు.

??మహబూబ్ నగర్ సీటుపై చర్చ

మహబూబ్ నగర్ సీటుపై కూడా తెలంగాణ పార్టీలో గా చర్చ సాగుతోంది. ఇక్కడి నుంచి పోటీకి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. 2019లో ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన ఆమె ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. కమలం పార్టీ గుర్తు కింది స్థాయి వరకు వెళ్లకపోవడంతోనే తాను ఓటమి పాలయ్యాయని అరుణ చెబుతున్నారు. అయితే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు డీకే అరుణ. ఇదిలా ఉండగా గతంలో బీజేపీ, బీఆర్ఎస్ నుంచి జితేందర్ రెడ్డి ఎంపీగా పనిచేశారు. ఈసారి జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో తనకే ఎంపీ టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని కల్వకుర్తి ఆచారి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. కల్వకుర్తి నుంచి ఆచారి బీజేపీ ఎమ్మెల్యేగా ఆరుసార్లు పోటీచేశారు. అయితే ఈసారి ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయన బీజేపీ పెద్దలను కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే మహబూబ్‌నగర్ నుంచి ఎవరికి బీజేపీ ఎంపీ టికెట్‌దక్కుతుందనేది స్థానికంగా ఆసక్తి నెలకొంది.

### చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పోటీ

తెలంగాణలోని చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కోసం నేతల లాబీయింగ్ అనే అంశం చర్చనీయాంశమవుతోంది. ఎవరెవర్ని లాబియింగ్స్ చేసినా కూడా చేవేళ్ల నుంచి బీజేపీ టికెట్ తనకే దక్కుతుందని కొండా విశ్వేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే 2014లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన కొండ విశ్వేశ్వర రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు కొండా విశ్వేశ్వర రెడ్డి. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీని కూడా వీడి చివరికి 2020లో బీజేపీలోకి చేరిపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చెవెళ్ల పార్లమెంట్ పరిధిలో పట్టుబట్టి మరి తన వర్గీయులకు కొండా టికెట్లు ఇప్పించుకున్నారు. మరోవైపు దేవేందర్

6లో ▶

## అయోధ్య రామమందిరంపై

# ప్రత్యేక పోస్టల్ స్టాంప్

### - విడుదల చేసిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అయోధ్యలోని రామ మందిరంపై తపాలా స్టాంపులు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రాముడికి అంకితం చేసిన స్టాంపులతో కూడిన పుస్తకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గురువారం నాడు విడుదల చేశారు. 48 పేజీల పుస్తకంలో అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, యూఎన్ వంటి సంస్థలతో సహా 20 దేశాలకు పైగా దేశాలు జారీ చేసిన స్టాంపులు ఈ పుస్తకంలో పొందుపర్చారు. రామ మందిరం, హనుమంతుడు, గణేషుడు, జటాయువు, కేవట్రాజు, మాత శబరిపై ఆరు పోస్టల్ స్టాంపులున్నాయి. వివిధ సమాజాలపై శ్రీరాముడి ప్రభావం ఎలా ఉందో తెలిపే ఉద్దేశ్యంతోనే ఈ స్టాంప్ బుక్ ను విడుదల చేశారు. స్టాంపుల రూపకల్పనలో శ్రీరామ జన్మభూమి మందిరానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలకు చోటు కల్పించారు. ఈ నెల 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి శ్రీరామజన్మభూమి క్షేత్ర తీర్థ ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే రామ్ లల్లా విగ్రహం ఆలయానికి చేరుకుంది. అయోధ్యలోని రామ మందిరంలోని గర్భగుడిలో

6లో ▶

## ఆరు నెలల్లో తెలంగాణలో

# తిరుగుబాటు

### - బాంబు పేల్చిన కేటీఆర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఇప్పటికే విరుచుకుపడుతున్న కేటీఆర్ తనదైన విమర్శలు గుప్పిస్తున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా సరే వదిలిపెట్టకుండా కాంగ్రెస్ పాలనను టార్గెట్ చేస్తున్నారు. ఆరు నెలల్లో కాంగ్రెస్

6లో ▶

## ఇళ్ల పట్టాల పంపిణీతో

# 5నుంచి 20 లక్షల లబ్ధి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ సీఎం జగన్ వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తున్నారు. ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేస్తున్న జగన్ సంక్షేమం - సామాజిక న్యాయం మరోసారి తనకు అధికారం అందిస్తాయనే నమ్మకంతో ఉన్నారు. అందులో భాగంగా ఎన్నికలకు ముందు రెండు నెలల కాలంలో వైఎస్సార్ భరోసా, చేయతూ పథకాల అమలుకు ముహూర్తం నిర్ణయించారు. ఇదే సమయంలో పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్లు కట్టుకుంటున్న అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీకే రుణాలు విడుదల చేసారు.



### పేదలందరికీ ఇళ్లు

ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు పథకం అమలు చేస్తోంది. ఇళ్లు కట్టుకుంటున్న లబ్దిదారులకు జగన్ ప్రభుత్వం పావలా వడ్డీకే రుణాలు అందజేస్తోంది. తొలి దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ

6లో ▶

# ప్రజలపై భారం వద్దు

### - బడ్జెట్ ప్రతిపాదనల సమీక్షలో భట్టి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజలపై భారం మోపకుండ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుదామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై రెవెన్యూ, గృహ నిర్మాణం, ఐ అండ్ పిఆర్, ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తులు సృష్టించి, సృష్టించిన ఆస్తులతో వచ్చిన ఆదాయం ప్రజలకు పంచడానికి ఎంత కష్టమైన అదికారులు, ప్రభుత్వం కలిసి పని చేసి ప్రజలకు మేలు చేద్దామని దశ దిశ నిర్దేశం చేశారు.

6లో ▶

## టీడీపీ పూర్ టు

# రిచ్ కాన్సెప్ట్

- పూర్ టు రిచ్ పథకం ఆవిష్కరించిన చంద్రబాబు
- పేదలను సంపన్నులను చేయడమే పథకం లక్ష్యం
- పైలట్ ప్రాజెక్టుగా నిమ్మకూరు, నారావారిపల్లె గ్రామాలు

6లో ▶



# వైసీపీ నాలుగో జాబితా విడుదల

### - 9 మందికి చోటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సుదీర్ఘ కసరత్తు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగో జాబితాను ప్రకటించింది. తొమ్మిది మంది పేర్లతో కూడిన నాలుగో జాబితాను గురువారం రాత్రి మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. రీజినల్ కో-ఆర్డినేటర్లు, ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం ఈ మేరకు సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. మొదటి జాబితాలో 11, రెండో జాబితాలో 27, మూడో

6లో ▶

# నాంపల్లి కోర్టు సంచలన తీర్పు

### - హైదరాబాద్ హిస్టరీలో మొట్టమెదటిసారి ఉరిశిక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హైదరాబాద్ చరిత్రలోనే మొట్టమొదటిసారి దోషిగా తేలిన ఓ నిందితునికి ఉరిశిక్ష విధిస్తూ.. తీర్పు వెలువరించింది. 2018లో నమోదైన అదనపు కట్నం కేసులో భార్యను చంపిన భర్తకు నాంపల్లి కోర్టు ఉరిశిక్ష వేయటం ఇప్పుడు సంచలనంగా మారింది. అయితే.. భవానీ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇంజమ్ హక్ అనే వ్యక్తి తన భార్యను అదనపు

6లో ▶

## అయోధ్య రామయ్యకు

# సిరిసిల్ల బంగారు చీర

### - చీరలోనే రామాయణం, అద్భుతం
### - 26న ప్రధానికి అందించనున్నట్లు హరిప్రసాద్ వెల్లడి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) దేశమంతా అయోధ్య రామమందిర ప్రారంభం గురించే ముచ్చట. జనవరి 22న రాములోరి ప్రాణప్రతిష్ఠ జరగనుండగా పండుగ వాతావరణం నెలకొంది. అయితే రాములోరి జన్మస్థలంలో శతాబ్దాల తర్వాత మందిరం నిర్మించి దాన్ని ప్రారంభిస్తున్న వేళ దేశ నలుమూలల నుంచి స్వామివారికి పెద్ద ఎత్తున కానుకలు వస్తున్నాయి. ఏపీలోని తిరుపతి నుంచి లక్ష లడ్డులు పంపిస్తుండగా

6లో ▶

## నేను రైతు బిడ్డను,

# అదే నా స్వప్నం

### - దావోస్‌లో సీఎం రేవంత్ పవర్ ఫుల్ స్పీచ్



దావోస్ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణకు పెద్దుబడులే లక్ష్యంగా సాగుతోన్న సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా పవర్ ఫుల్ స్పీచ్ ఇచ్చారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో భాగంగా "ఫుడ్ సిస్టమ్ అండ్ లోకల్ యాక్షన్" అనే అంశంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి రైతుల సమస్యలు, అందుకు చేపట్టాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. "నేను ఓ రైతు బిడ్డను, వ్యవసాయం మా సంస్కృతి" అంటూ మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి సమాజానికి ఎంతో

6లో ▶

### బృందావన్ గార్డెన్‌కు రూ. 5 లక్షల

# ఎంపీ నిధుల ప్రొసిడింగ్ అందజేత



**కోరుట్ల** పట్టణంలో అభినవ శబరిమలగా పిలువబడే అయ్యప్ప దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసే బృందావన్ గార్డెన్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ గురువారం అయ్యప్ప ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామికి తమ ఎంపీ నిధులు నుండి 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు ..కాగా గత నెల 27 న అయ్యప్ప దేవాలయంలో జరిగిన అయ్యప్ప దేవాలయ మహా జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ అరవింద్ హజరై మహా పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ అభివృద్ధికి పాటుపడతారని ఎంపీ హామీ ఇచ్చిన మేరకు రూపాయల 5 లక్షల ప్రొసిడింగ్ అందజేసినట్లు వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షపరులు గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, కస్తూరి లక్ష్మీనారాయణ, (దుబాయ్) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**– పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



**కర్నూలు** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలన్నిటిని అందజేస్తున్నదని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా సిల్వర్ జూబ్లీ కళాశాల మీటింగ్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సామాజిక సమతా సంకల్పం సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయవాడలో సుమారుగా 400 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల గారి చేతుల మీదుగా ఈ నెల 19వ తేదీన ఆవిష్కరించనున్నారని అన్నారు.. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించినందుకే ఈరోజు మనమందరం భారతదేశంలో స్వేచ్ఛగా తిరుగుతున్నామని దానికి ముఖ్య కారణం రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని అటువంటి గొప్ప వ్యక్తులను జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు... సామాజిక న్యాయం, భారతదేశంలో అట్టడుగున ఉన్న పేదవారు అందరూ కూడా పైకి రావాలి వారందరికీ న్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశంతోనే రాజ్యాంగం ప్రకారం వారందరికీ ప్రతి విషయంలోను న్యాయం జరిగేలా రిజర్వేషన్ కల్పించారన్నారు.. అందుకు గాను ఇటువంటి గొప్ప వ్యక్తిని రాబోయే తరాలు కూడా గుర్తుపెట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుందన్నారు.. డా. బి.ఆర్.అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అందచేయల్సిన సంక్షేమ పథకాలన్నిటిని అందజేస్తున్నదని అన్నారు.. అంతేకాకుండా లోకల్ బాడీ ఎలక్షన్లైన, నామినేటెడ్ పదవులలోనైన, తదితర వాటిలో మహిళలకు 50 శాతం కి పైగా రిజర్వేషన్ కల్పించడం కూడా జరిగిందన్నారు.. అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే తరాలు కూడా అదే స్ఫూర్తితో ఉండాలన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చేపట్టిన గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా రాష్ట్ర ప్రజలందరూ సహకరించాలని కోరారు. డీఈవో రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ లో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19 వ తేదీన సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా ప్రారంభించనున్న నేపథ్యంలో గత 10 రోజుల నుండి వివిధ పాఠశాలల్లో చాలా రకాల కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జిల్లా స్థాయి సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం నిర్వహించుకుంటున్న యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.. రాబోవు రోజుల్లో యువత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి ఆశయాలకనుగుణంగా నడచుకోవాలని అప్పుడే జీవితంలో మంచి అవకాశాలు అందుకోగలుగుతారని, అందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు చూపించిన మార్గం ఎంతో విలువైనదని అన్నారు. తొలుత జిల్లా స్థాయి సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థనతో ప్రారంభించారు.. తదనంతరం నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలు అందచేశారు..

# సో కాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చిన అంగన్వాడీలు



**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలోని ఆరు మండలాల అంగన్వాడి టీచర్లు ఆయాలు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నాడు సిడిపిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి విజయ్ కుమార్ గారికి వ్రాతపూర్వంగా షో కాజు నోటీసులకు సమాధానం ఇచ్చారు. గత నెల 12వ తేదీ నుండి తమ వేతనాల కోసం చేస్తున్న సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆళ్లగడ్డ ప్రాజెక్టు ద్వారా, వీఆర్వోల ద్వారా అంగన్వాడి సెంటర్ల వద్ద నోటీసులు అతికించడం , ఇండ్ల వద్ద నోటీసులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభుత్వం పంపిన నోటీసుల్లో ప్రభుత్వం పొందుపరిచినటువంటి అంగన్వాడీలు విధులను, బాధ్యతలను విస్మరించి ఉద్యోగ బాధ్యతలను నిర్వహించలేదననే ఆరోపణ పూర్తి అవాస్తవం అని, లబ్ధిదారులకు నేరుగా అంగన్వాడీలు అసౌకర్యం కల్పించారని ఆరోపణ కూడా పూర్తి అవాస్తవమని, హామీ ఇచ్చి అమలు చేయకుండా ప్రభుత్వమే మోసం చేసిందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమార్లు నిత్యావసర వస్తువులు, పెట్రోల్ గ్యాస్, కరెంట్ బిల్లులు మొదలు వాటి పెంచి మాపై బారాలు మోపిందని, పెరిగిన ధరల కన్నుమూలంగా మా వేతనాలు పెంచమని అనేకమార్లు ప్రజాస్వామ్య పద్ధతుల్లో శాంతియుతంగా ప్రభుత్వానికి విన్నవించుకున్న పరిష్కరించలేదని, మా పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన నందు వల్లనే గత్యంతరం లేక మేము సమ్మె బాట పట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం మాతో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించి మాకు న్యాయం చేయాలని, సోకజ్ నోటీసుల పేరుతో మా విధుల పైన ఎలాంటివిచారణ చేయకుండానే మాపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకున్న చెల్లవని, న్యాయం జరిగేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించవలసి వస్తుందని తెలియజేస్తూ సో కాదు నోటీసు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ, రుద్రవరం,, సిరివెల్ల, చాగలమర్రి, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాల అంగన్వాడి యూనియన్ నాయకురాళ్ళు రాజ్యలక్ష్మి, మనోజ,, లక్ష్మి సుధా మనీ, పద్మ, ఉదయలక్ష్మి, మాధవి, రాజేశ్వరి, నారాయణమ్మ, రాఘవేంద్రమ్మతోపాటు సిఐటియు జిల్లా కార్యదర్శి ల. బాల వెంకట్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రుడు, సిఐటియు నాయకులు రమేష్ ప్రాజెక్టు పరిధిలోని టీచర్లు , ఆయాలుఅందరూ పాల్గొన్నారు.

## ఘనంగా నురువి ఆసుపత్రిలో పొంగల్ ఉత్సవాలు



**వేలూరు :** వేలూరులోని నురువి ఆసుపత్రిలో పొంగల్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఐక్యతా పొంగల్ పేరుతో వైవిధ్యంగా, వ్యవసాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగను నురువి ఆసుపత్రి వ్యవస్థాపక ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ అధ్వర్యంలో జరిగాయి. తమిళుల సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేశాయి. తమిళ సంప్రదాయ వస్త్రధారణ, ఘనకీర్తిని తెలియజేసేలా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సంపత్ మాట్లాడుతూ ఈ పండుగ రైతులకు అంకితమని అన్నారు. తమిళనాడుతో పాటు పొరుగు రాష్ట్రాల్లోని తమిళ ప్రజల కుల మతాలకు అతీతంగా సామరస్యం, సమానత్వానికి ప్రతీకగా పండుగను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, యాజమాన్యం సిబ్బంది, పారా మెడికల్ ఉద్యోగులు పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. డాక్టర్ సంపత్ తో పాటు, వైస్ ఛైర్ పర్సన్, అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీ, మెడికల్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ అరవిందన్ నాయర్, మెడికల్ సూపరిటెండెంట్ జాకబ్ జోస్, జనరల్ మేనేజర్ నితిన్ సంపత్, దిలీప్ మాథ్యూ, వెంకటరంగం, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్య దర్శి

# ఏ సుదర్శన్‌కు శ్రీ రామ యజ్ఞం ఆహ్వానం

**హైదరాబాద్** అయోధ్య రామాలయ ప్రారంభం బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా హైదరాబాద్ నగరంలో రామాయణ ప్రవచకుల మార్గ నిర్దేశంలో శ్రీరామ యజ్ఞంతో పాటు శ్రీరామనామ కేసరి హనుమాన్ నమ జపాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదృష్టం కొద్ది మన జీవితాలలో లభించిన ప్రత్యేక సందర్భంలో జరిగే పుణ్య కార్యక్రమం లో పాల్గొని తారక రాముని ఆశీర్వాదములు టి ప్రసాదాలు అందుకోండి అంటూ తనకు ఆహ్వానం అందటం ఆనందం గాఉందని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్య దర్శి ఏ సుదర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమ లో నెలాంటి మధు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### విభజన హామీలు అమలు చేయని

# బీజేపీకి స్థానం లేదు

**– నూతన జాతీయ విధానం రద్దు చేయాలి**

**– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాసిరెడ్డి మణికంఠ రెడ్డి**



**జగిత్యాల :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణకు కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాసిరెడ్డి మణికంఠ రెడ్డి విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా విద్య ప్రైవేటీకరణ, కాషాయీకరణ చేసే విధంగా ఉందని, ఆ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర బీజేపీ ఎంపీలు గత ఐదేళ్లలో తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు కేంద్రం నుంచి తీసుకొచ్చినది ఏమీ లేదని, రెచ్చగొట్టి రాజకీయం పబ్బం గడుతున్న వారికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులను ఏకం చేసి వారిని ఓడిస్తామని మణికంత రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం శివసాయిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాసిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలన్నారు బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం ద్వారా పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని తెలిపారు. విద్యా కాషాయీకరణకు, విద్యా ప్రైవేటీకరణ చేసి మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు.

యువతకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని కానీ ఇప్పటికి మోదీ వారికి చేసింది ఏమిలేదని, నిజామాబాద్, కరీంనగర్ ఎంపీలు ఇద్దరూ విద్యావ్యవస్థ, యువత నిరుద్యోగంపై ఒక్క ప్రశ్న కూడా అడగారని కానీ గల్లీలో వచ్చి అడ్డగోలుగా మాట్లాడుతూ యువతను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని, మోదీ చెప్పే రామరాజ్యంలో చదువుకు ప్రాముఖ్యత లేదని, మోదీ రామ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. 2024 ఎన్నికల్లో మళ్లీ మోదీ ప్రభుత్వం ఏర్పడితే పేదలకు చదువు ఉండవని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని,బీజేపీ ప్రభుత్వంలో రాష్టానికి ఒక్క ఐఐఐటి , ఐఐఎం కేటాయించింది లేదని తెలంగాణ విభజన హామీలను అమలు చేయని బీజేపీ పార్టీ తెలంగాణ లో స్థానం లేదని ,రానున్న పార్లమెంటు ఎన్నికల్లో విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేకి, తెలంగాణ వ్యతిరేకి బిజెపిని ఓడించాలని మణికంఠ రెడ్డి విద్యార్థి, యువతకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో అక్రమ్ మాలిక్ (జిల్లా కార్యదర్శి) మేకల సంజయ్ (జిల్లా ఉపాధ్యక్షుడు)శివ సాయి రెడ్డి (జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ , మీడియా ఇంచార్జి) రాహుల్ (కౌన్సిల్ సభ్యుడు) నాగరాజ్ (కౌన్సిల్ సభ్యుడు) సౌమ్య (బాలికల కౌన్సిల్ ఇంఛార్జ్) , సమీర్, సునవత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్.



**బుచ్చిరెడ్డిపాలెం :** నాడు ఎన్టీ రామారావు అమలు చేసిన పథకాలే నేడు దేశమంతా అమలవుతున్నాయి, ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అనికోవూరు నియోజకవర్గతెలుగుదేశం అభ్యర్థి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు..ఈ సందర్భంగా మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా గురువారం నిర్వహించారు. అనంతరం ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూపేదవాడి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలనే ఆలోచన చేసి వాటిని సమకూర్చిన మొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్అని తెలియజేశారు.యువతకు,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన గొప్ప నాయకుడు. అని కొనియాడారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించామని గర్వంగాఉందన్నారు...తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి వచ్చి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు.అని అన్నారు. అయన ముఖ్యమంత్రిగా పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈరోజు దేశమంతా అమలుఅవుతున్నాయి,.దేశంలోనే మొట్టమొదటి సారిగా అయన మన రాష్ట్రంలో వృద్దులకు, వితంతువులకు,వికలాంగులకు పెన్షన్లు ప్రవేశపెట్టారు అని అన్నారు రాష్ట్ర ప్రజల కోసంరెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు,సగం ధరకే చీర,దోవతి పథకాలు ప్రవేశ పెట్టారుఅని అన్నారు. వంద రోజుల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మండల టిడిపి అధ్యక్షులు ఎన్ వి శేషయ్య, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ,నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### 19 నుండి తెలుగు టైటాన్స్ ప్రొ కబడ్డీ

# లీగ్ సీజన్ చీ హోమ్ మ్యాచ్‌లు



**హైదరాబాద్ :** ప్రో కబడ్డీ లీగ్ సీజన్ చీలో తెలుగు టైటాన్స్ హోమ్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడానికి హైదరాబాద్ సిద్ధమైంది. సీజన్ 9లో ముందుగా అక్కడ ఆడిన , తెలుగు టైటాన్స్ తమ సీజన్ చీ హోమ్ మ్యాచ్‌లను 2024 జనవరి 19 నుండి 24 వరకు హైదరాబాద్‌లో ఆడనుంది. సీజన్ చీ హోమ్ మ్యాచ్‌లను గురించి తెలుగు టైటాన్స్ సీఈఓ , త్రినాధ్ రెడ్డి మాట్లాడుతూ: " ఈ లీగ్ పోటీ నాణ్యత, గేమ్‌ప్లే మరియు ఆటగాళ్ల ప్రదర్శనల పరంగా మహోన్నత స్థాయికి పెరిగింది. ప్రో కబడ్డీ లీగ్ యొక్క ప్రస్తుత సీజన్, చాలా గట్టి పోటీతో కూడిన కొన్ని మ్యాచ్‌లకు సాక్షిగా నిలిచింది. తెలుగు టైటాన్స్‌లో కెప్టెన్ పవన్ సెహ్రావత్ మరియు సందీప్ ధుల్, పర్వేష్ వంటి దిగ్గజాలు తమ ఆటను పునర్నిర్వచించుకోవడం తో పాటుగా కొత్త ఆటగాళ్లు కొన్ని అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారని అని అన్నారు. హోమ్ లీగ్ గురించి రెడ్డి మాట్లాడుతూ "మేము లీగ్ ముగింపు కు ముందు హోమ్ లెగ్ లోకి ప్రవేశించాము. కాబట్టి మనం మెరుగైన ప్రదర్శన చేయడం ముఖ్యం. దీనికి, హైదరాబాద్‌లోని అభిమానుల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నాము, వారు ఎల్లప్పుడూ మాకు మద్దతు ఇస్తూ, మాకు అదనపు బలం అందిస్తుంటారు. ఈ మద్దతే ప్రో కబడ్డీ లీగ్ 2024ని దేశంలో అత్యధికంగా అనుసరించే స్పోర్ట్స్ లీగ్‌లలో ఒకటిగా మార్చింది " అని అన్నారు. "దీన్ని ఒకచోట చేర్చడంలో మాకు సహాయం చేసిన మా భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలియజేయడానికి కూడా మేము ఈ అవకాశాన్ని ఉపయోగించాలనుకుంటున్నాము. మాతో భాగస్వామ్యం కొనసాగించినందుకు గ్రీన్‌కోకు ప్రత్యేక ధన్యవాదాలు.." అని పేర్కొన్నారు.

తెలుగు టైటాన్స్ తమ మొదటి హోమ్ లెగ్ మ్యాచ్‌ను జనవరి 19 న బెంగళూరు బుల్స్‌తో ఆడుతుంది. అభిమానులు ప్రతి మ్యాచ్‌ని లైవ్‌లో, రాత్రి 7:30 గంటలకు ఈుం ఛానెల్ స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్, స్టార్ స్పోర్ట్స్ 2 ఎ స్టార్ స్పోర్ట్స్ 2 ఊఆ ? ఇంగ్లీష్, స్టార్ స్పోర్ట్స్ 1 హిందీ, స్టార్ స్పోర్ట్స్ 1 హిందీ ఊఆ, స్టార్ స్పోర్ట్స్ 1 తమిళం, కన్నడలో స్టార్ సువర్ణ ప్లస్‌లో, తెలుగులో స్టార్ మా గోల్డ్ మరియు హాట్‌స్టార్ తో సహా స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో చూడవచ్చు.

# నకిలీ సిగరెట్లు స్వాధీనం

**గుంటూరు** పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ సిగరెట్ల దందా బయటపడింది. బెంగళూరు నుండి గుంటూరు కు డైలీ పార్సెల్ సర్వీస్ కు చేరుకున్న నకిలీ సిగరెట్లను పోలీసులు పట్టుకున్నారు. నిందితులుఇద్దరు నకిలీ సిగరెట్లు దిగుమతి చేసుకుంటున్నట్లు గుర్తించారు విజిలెన్స్ అధికారులు. గుంటూరులో భారీగా నకిలీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు విజిలెన్స్ అధికారులు. బెంగళూరు నుండి గుంటూరు కు పార్సెల్ సర్వీస్ల ద్వారా దిగుమతి చేసుకుంటున్న నకిలీ సిగరెట్ల ముఠాను గుర్తించారు. విజిలెన్స్ అధికారులను గమనించిన నిందితులు, మహేష్ , సాయి అనే ఇద్దరు వ్యక్తులు పార్సిల్ సర్వీస్ సెంటర్ నుండి పారిపోయారు. సుమారు పది లక్షల రూపాయలు విలువచేసే నకిలీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు పారిపోయిన నిందితుల కోసం గాలిస్తున్నారు.

# నగదు పట్టివేత

**అనంతపురం** అనంతపురం జిల్లా విడపనకల్ మండలం సమీపంలోని ఆంధ్ర-కర్ణాటక చెక్ పోస్ట్ వద్ద పోలీసులు భారీగా నగదును పట్టుకున్నారు. బళ్లారి నుండి బెంగళూరుకు కారులో దాదాపు ఒక కోటి డెబ్బై ఐదు లక్షలు తీసుకెళ్తున్న కృష్ణ రెడ్డి అనే వ్యక్తిని సెబ్ మరియు విడపనకల్ పోలీసులు అపి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. సరైన ఆధారాలు చూపలేదని, బెంగళూరులో ఓ స్థలం కొనుగోలు నిమిత్తం ఆ డబ్బును తీసుకొని వెళ్తున్నట్లు ఆ వ్యక్తి పోలీసులకు తెలిపాడు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు..

**– నామినేషన్లు దాఖలుచేసిన కాంగ్రెస్ అభ్యర్థులు**



**హైదరాబాద్ :** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేష్ల గడువు నేటితో ముగిసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బల్మూరి వెంకట్, మహేశ్ కుమార్ గౌడ్ నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులుగా వెంకట్, అద్దంకి దయాకర్ పేర్లను ఫైనల్ చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చివరి నిమిషంలో.. దయాకర్‌ను తొలగించి పీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ పేరును చేర్చింది. దీంతో వారిరువురు నేడు అసెంబ్లీ సెక్రటేరియట్‌లో నామపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 29న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, అసెంబ్లీలో పార్టీల బలాబలాలను చూస్తే కాంగ్రెస్ పార్టీయే ఈ రెండు స్థానాలను దక్కించుకోనున్నది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడమే దీనికి కారణం. అయితే అధికార పార్టీ మినహా మరో పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపే అవకాశం లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం కానున్నది.

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

# గురుకుల పాఠశాల విద్యార్థులు

**– విమానంలో పెదతాడేపల్లి విద్యార్థులు ప్రయాణం**

**తాడేపల్లిగూడెం** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ముందస్తు గణతంత్ర వేడుకల్లో జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ పోటీల్లో పాల్గొనేందుకు గురువారం పెదతాడేపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విమానంలో ఢిల్లీకి బయలుదేరారని ప్రిన్సిపాల్ బి.రాజారావు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ జాతీయ స్టేడియం ఢిల్లీలో ఈ నెల 21,22 తేదీల్లో జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. సౌత్ జోన్ తరవున పెదతాడేపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు బ్యాండ్ కాంపిటేషన్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ, రక్షణ శాఖ ఆధ్వర్యంలో దేశ నలుమూలల నుండి సుమారు 16 బ్యాండ్ టీమ్ లు, 457 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. గత నెలలో అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమస్థానం, కేరళ రాష్ట్రంలో సౌత్ జోన్ స్థాయిలో ప్రథమ స్థానం లభించడంతో నేషనల్ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అవకాశం లభించిందన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు విమానం టిక్కెట్లు ఏర్పాటు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకు, ఎపిఎస్ డబ్ల్యూఆర్ సెక్రటరీ మహేష్ కుమార్కు విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు, జిల్లా విద్యాశాఖాధికారి రమణకు, గురుకులాల సమన్వయ అధికారి సంజీవరావులు పోటీల్లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# కమలాపురంలో నేడు జరిగే రా ....

## కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయండి

**– టీడీపీ నేతల పిలుపు**

**బద్వేలు** వైకాపా అరాచక పాలపై గలమెత్తి ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా రా.... కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మపార్టీ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు 'కడప జిల్లా కమలాపురంలో రా.... కదిలిరా బహిరంగ సభ శుక్రవారం మధ్యాహ్నం జరుగుతున్నట్లు వారు తెలిపారు. బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నట్లు తెలిపారు. కడప అన్నమయ్య నెల్లూరు జిల్లాలతెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికితరలి వస్తున్నట్లు తెలిపా.రు అలాగే బద్వేలు నియోజకవర్గ లోని ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ప్రజల్లోకి వెళ్లడానికి సమయుత్వం అవుతున్నాయి. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసాలు అరాచకాలు వైఫల్యాలు ప్రజల్లోకితీసుకువెళ్లేందుకు సభలు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా అప్పట్లో ఎన్టీ రామారావు రా..... కదలిరా అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమాల స్ఫూర్తితో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బహిరంగసభలకు శ్రీకారం పుట్టింది శుక్రవారం కమలాపురం సి ఎస్ ఐ చర్చి మైదానంలో భారీ బహిరంగ సభ జరగనుంది. లక్షమంది జనంతో భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ముమ్మరంగా సన్నాహాలుజరుగుతున్నాయి. అందులో భాగంగా బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు కమలాపురం బహిరంగ సభకు రావాలని మాజీఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కడప పార్లమెంట్ స్థాయిలో జరిగే ఈ సభకు అన్నినియోజకవర్గాల నుండి జన సమీకరణకు ఇప్పటికే నియోజకవర్గాల పార్టీల బాధ్యులు సమావేశం నిర్వహించారు వీరితోపాటు పార్టీ కీలక నేతలు ఎవరికివారు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిసొంత జిల్లాలో జరిగే చంద్రబాబు సభకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది కమలాపురం సి ఎస్ ఐ చర్చి మైదానంలో వేదిక గ్యాలరీల ఏర్పాటు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. బద్వేల్ నియోజకవర్గం లోనిఏడు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# కొలిమిగుండ్లలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు



**కొలిమిగుండ్ల,** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసిఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తరతరాలకు తరగని కీర్తి సంపన్నుడని, ఆయన అనుభవించని రాజశం లేదు రాజీ పడని వ్యక్తిత్వం ఆయన అందుకోని సన్మానము లేదు ప్రజలలో ఎన్టీఆర్కు ఉన్న అభిమానం మరొకరికి లేదని తెలుగుప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి ఉంటాడని అటు సినిమా ఇటు రాజకీయ రంగంలో ఎన్టీ రామారావు కు మంచి పేరు ప్రఖ్యాతలు గావించాడని ప్రజలలో తెలుగుదేశం పార్టీకి ఉన్న ఆదరణ మరో పార్టీకి లేదనిరానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేసి పార్టీని గెలిపించుకోవాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, అంకిరెడ్డిపల్లి టిడిపి నాయకులు, పల్లె వెంకటేశ్వర్రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, పెట్టికోట నారాయణరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ వెంకట్రాముడు, మద్దయ్య, రాము, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తరకుమార ప్రగల్భాలు ఆపితే మంచిది

**మైలవరం** మైలవరం మార్కెట్ యార్డ్ లో ఎంపీ నిధులతో కేటాయించిన మంచినీటి ట్యాంకర్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కేశినేని నాని రాకతో పార్టీ మరింత బలోపేతం కానుంది. పార్టీలోకి ఆయన రాకను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. ఇద్దరం కలిసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు.ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ఎయిటీ పర్సెంట్ ఖాళీ అవుతుందో, ఏం జరుగుతుందో రేపు బాక్స్ లు తెరిచాక తెలుస్తుంది. మీడియా పబ్లిసిటీ కోసం ఎవరో ఏదో మాట్లడతారు. ఉత్తరకుమార ప్రగల్భాలు ఆపితే మంచిదని వ్యాఖ్యానించారు

# చంద్రబాబు తలకిందులు తపస్సు చేసినా 2024లో అధికారంలోకి రాలేరు

**మైలవరం** చంద్రబాబు తలకిందులుగా తపస్సు చేసినా 2024లో అధికారంలోకి రాలేరని విజయవాడ ఎంపీ కేశినేని నాని జోస్యం చెప్పారు. విజయవాడలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడుతూ కొడుకును ముఖ్యమంత్రిగా చేసేందుకే చంద్రబాబు కష్టపడుతున్నారని పేదల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. 2014 నుంచి 2019 వరకు ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారని నాని వ్యాఖ్యానించారు.

# తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయులు ఎన్టీయార్

**ఏలూరు** పేదవాడికి అసలైన సంక్షేమాన్ని అందించిన తొలి ముఖ్యమంత్రిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా మిగిలిపోయారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

ఎన్టీయార్ వర్ధంతి సందర్భంగా దుగ్గిరాలలోని దెందులూరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంతో పాటు ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ సహా పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎన్టీయార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు చింతమనేని ప్రభాకర్. జోహార్ ఎన్టీయార్ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "తెలుగు జాతి పేరు చెబితేనే ప్రపంచ వ్యాప్తంగా స్మరించుకునే వ్యక్తి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా కీర్తి గడించిన వ్యక్తి , పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ప్రజా భంధువు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. తన పాలనతో ప్రభుత్వాలు పేదల కోసం ఏ విధంగా పని చేయాలో గొప్ప నిదర్శనంగా చూపిన వ్యక్తి ఎన్టీయార్ అని, ఆ మహనీయుని వర్ధంతికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా కలిసి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చింతమనేని తెలిపారు. ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ ఎన్టీయార్ విగ్రహం వద్ద 600 రోజులుగా నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు తిలక్ ని ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ అభినందించారు..

ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ మాగంటి బాబు, మాజీ మంత్రి మారడాని రంగారావు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బడేటి చంటి సహా పలు మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్లు లతో పాటు పలువురు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీయార్ కు ఘన నివాళు లు అర్పించారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం** ఆధునిక భారత దేశాన్ని సరైన మార్గంలో పెట్టేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఒక ప్రామాణికం గా పనిచేస్తుందని ప్రపంచ వ్యాప్తంగా మన దేశ రాజ్యాంగానికి ఒక ప్రత్యేకత ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు.. గురువారం శ్రీకాకుళం నగరంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత దేశ చరిత్రలో తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 400 కోట్లు ఖర్చు చేసి 206 అడుగుల ఎత్తులో అతిపెద్ద విగ్రహాన్ని రేపు ఉదయం జాతికి అంకితం చేయబోతోందని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దయెత్తున బహుజనులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలు హృదయాల్లో చెరగని చిరునవ్వు తో సుస్థిరమైన స్థానాన్ని కైవసం చేసుకున్న అంబేద్కర్ విగ్రహా న్ని ప్రారంభించే సభను ఒక పండగవాతావరణాన్ని తలపించే రీతిలో ప్రభుత్వం నిర్వహిస్తుందని ధర్మాన స్పష్టం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఈ భారీ బడ్జెట్ తో విగ్రహాన్ని తయారు చేసి జాతికి అంకితం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుమ్మలపాలెంలో దారుణ హత్య

**గుంటూరు** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం గ్రామంలో వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణ హత్య జరిగింది. వివాహేతర సంబంధం నేపథ్యంలో నాయక్ అనే కరెంటు లైన్ మెన్ ను ఏల్చూరి అర్జున్ రావు నరికి చంపాడు. అర్జున్ రావు భార్యతో నాయక్ వివాహేతర సంబంధం కలిగి ఉండడానికి గమనించి గొడ్డలితో నరికి చంపాడు. ఘటనలో శ్యామ్ సుందర్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు.


# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం** ఆధునిక భారత దేశాన్ని సరైన మార్గంలో పెట్టేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఒక ప్రామాణికం గా పనిచేస్తుందని ప్రపంచ వ్యాప్తంగా మన దేశ రాజ్యాంగానికి ఒక ప్రత్యేకత ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు.. గురువారం శ్రీకాకుళం నగరంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత దేశ చరిత్రలో తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 400 కోట్లు ఖర్చు చేసి 206 అడుగుల ఎత్తులో అతిపెద్ద విగ్రహాన్ని రేపు ఉదయం జాతికి అంకితం చేయబోతోందని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దయెత్తున బహుజనులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలు హృదయాల్లో చెరగని చిరునవ్వు తో సుస్థిరమైన స్థానాన్ని కైవసం చేసుకున్న అంబేద్కర్ విగ్రహా న్ని ప్రారంభించే సభను ఒక పండగవాతావరణాన్ని తలపించే రీతిలో ప్రభుత్వం నిర్వహిస్తుందని ధర్మాన స్పష్టం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఈ భారీ బడ్జెట్ తో విగ్రహాన్ని తయారు చేసి జాతికి అంకితం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుమ్మలపాలెంలో దారుణ హత్య

**గుంటూరు** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం గ్రామంలో వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణ హత్య జరిగింది. వివాహేతర సంబంధం నేపథ్యంలో నాయక్ అనే కరెంటు లైన్ మెన్ ను ఏల్చూరి అర్జున్ రావు నరికి చంపాడు. అర్జున్ రావు భార్యతో నాయక్ వివాహేతర సంబంధం కలిగి ఉండడానికి గమనించి గొడ్డలితో నరికి చంపాడు. ఘటనలో శ్యామ్ సుందర్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు.


# తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు

**– నియోజకవర్గ ఇంచార్జ్ అందె భాస్కరాచారి**



**మంథని** తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ అందె భాస్కరాచారి కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ని పురస్కరించుకొని గురువారం టిడిపి ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి,పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు వారి గుండెల్లో చెరగని గూడు కట్టుకున్నారని అన్నారు.ఆయన భౌతికంగా మనమధ్య లేకున్నా ఆయన చేసిన అభివృద్ధి నేటికీ కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని, బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివన్నారు.సినీరంగంలో రాముడు, కృష్ణుడు,పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీకృష్ణ దేవరాయలు,లాంటి ఎన్నో పౌరాణిక పాత్రలో లీనమై నటించిన ఘనత యన్టీఆర్ కే దక్కిందన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు మ్యాదరబోయిన ఓదెలు, కమాన్ పూర్, రామగిరి, మలహర్ రావు,కాటారం, మహముత్తారం, మండలాల అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, వేలుపుల నారాయణ, చీర్ల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఉద్రిక్తత

**గుడివాడ** గుడివాడలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఉద్రిక్తంగా మారాయి. మెయిన్ రోడ్డులో టిడిపి జనసేన ,వైసిపి శ్రేణులకు మధ్య పరస్పర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు వర్గాలు తీసుకోవడంతో పలువురు నాయకులు కింద పడిపోయారు. ఇరు వర్గాలను అదుపు చేయడంలో పోలీసులు నాన కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్ద ఎత్తున పోలీసు బలగాలు ఘర్షణ ప్రాంతానికి చేరుకొని ఇరు పార్టీల శ్రేణులను అక్కడ నుండి పంపించి వేశారు.

# సీఎం జగన్, పార్టీలో పికేసిన వాళ్ళే బయటకు వెళ్తున్నారు

**గుడివాడ** గుడివాడలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో మ్మెల్యే కొడాలి నాని పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, ఎన్టీఆర్ 2 ఎన్టీఆర్ బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ ఎన్టిఆర్ ను చంపిన వ్యక్తులే నేడు పూజలు చేస్తున్నారు. చంద్రబాబు నక్క జిత్తులను ప్రజలు గమనిస్తున్నారు. ఎన్టీఆర్ లాంటి మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నా.....ప్రతి ఏటా ఆయన వర్ధంతి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నా. చంద్రబాబు కదలి రా అని తిరుగుతుంటే....కోర్టులు జైలుకు కదలి వెళ్లి అంటున్నాయని అన్నారు.
బాడీలో పార్టులు పని చేయడం లేదని చంద్రబాబు తప్పించుకుని తిరుగుతున్నారు. బాలకృష్ణ ,చంద్రబాబు లాంటి వారు వెయ్యి మంది కలిసి వచ్చిన జూ. ఎన్టీఆర్ ను ఎం చెయ్యలేరు.... ఫ్లెక్సీలు తొలగించడం తప్ప. 2019 ఎన్నికల ముందు చంద్రబాబు మూడు సార్లు గుడివాడలో పర్యటించి తనకు డిపాజిట్లు ఉండవన్నారు ఎం జరిగింది...తిరిగి ఇప్పుడు అదే జరుగుతోంది. చంద్రబాబును గుడివాడలో పట్టించుకునే వారు ఎవరున్నారు. చంద్రబాబు రా కదలి రా సభలో 5వేల కుర్చీలు వేస్తే.. లక్ష మంది ఎలా వస్తారని ప్రశ్నించారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సాక్షిగా... బాబాయ్ వర్సెస్ అబ్బాయ్

**విజయవాడ :** నందమూరి బాలకృష్ణ వర్సెస్ జూనియర్ ఎన్టీఆర్. ఇన్నాళ్లూ లోలోప జరుగుతున్న ఫైట్ ఇప్పుడు బహిర్గతమైపోయింది. ఎన్టీఆర్ వర్ధంతి సాక్షిగా జరిగిన ఫ్లెక్సీల రగడ తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు తొలగించాలని ఆయన బాబాయ్, హిందూపురం ఎమ్మెల్యే హీరో బాలకృష్ణఆదేశాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.బాలకృష్ణ వర్గం, జూనియర్ ఎన్టీఆర్ వర్గానికి చాలా కాలంగా విభేదాలు ఉన్నాయి. వీళ్ల మధ్య అనడం కంటే టీడీపీతో అంటే బెటర్. అయితే ఇప్పటి వరకు ఎక్కడా అది బయటపడింది లేదు. ఒకరి గురించి ఒకరు ప్రస్తావించకుండానే ప్రసంగాలు కార్యక్రమాలు సాగుతూ వచ్చాయి. అయితే ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కనిపించిన సీన్ వారి మధ్య ఏ స్థాయిలో విబేధాలు ఉన్నాయో చెబుతున్నాయి.పెద్దాయన ఎన్టీఆర్ వర్ధంతి కోసం ఎన్టీఆర్ ఘాట్‌ను అలంకరించారు. నందమూరి ఫ్యామిలీ మెంబర్స్ ఒక్కొక్కరుగా వచ్చి నందమూరి తారకరామారావు సమాధి వద్ద నివాళి అర్పిస్తున్నారు. ఉదయాన్నే జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ వచ్చి నివాళి అర్పించారు. జూనియర్ ఎన్టీఆర్ వస్తున్నందున ఆయన ఫ్యాన్ ఘాట్ వద్ద పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెట్టారు. అందులో ఎన్టీఆర్, ఇతర నందమూరి ఫ్యామిలీ ఫొటోలు ఉన్నాయి. ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ వెళ్లిపోయిన తర్వాత వచ్చిన బాలకృష్ణకు ఫ్లెక్సీలు కనిపించాయి. కారు నుంచి దిగుతూ దిగుతూనే ఫ్లెక్సీలు తీసేయాని అక్కడే ఉన్న నిర్వాహకుడి చెవిలో చెప్పారు. దానికి ఆయనేదో వివరణ ఇచ్చారు. కారు దిగిన వెంటనే తిసేయ్ అంటూ ఆదేశించారు. మళ్లీ ఆయన ఇంకా ఏదో చెప్పబోతుంటే... వెంటనే తీసేయ్ అంటూ మూడోసారి హెచ్చరించారు. ఇలా ఆయన చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.బాలకృష్ణ నివాళి అర్పించి వెళ్లిన వెంటనే అక్కడ ఉన్న ఫ్లెక్సీలను అనుచరులు తీసేశారు. చాలా కాలంగా జూనియర్ ఎన్టీఆర్ వర్గానికి టీడీపీ శ్రేణులకు అసలు పడటం లేదు. పలు సందర్భాల్లో జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన వచ్చినా టీడీపీ నేతల నుంచి ఎలాంటి స్పందన ఉండేది కాదు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఈ గ్యాప్ మరింత పెరిగింది. చంద్రబాబు అరెస్టుపై జూనియర్ కానీ, కల్యాణ్ రామ్ కానీ స్పందించలేదు. ఇది టీడీపీ వర్గీయులను మరింత ఆగ్రహాన్ని తెప్పించింది. ప్రపంచవ్యాప్తంగా జరిగే చాలా విషయాలపై స్పందించే జూనియర్ మామయ్య అరెస్టుపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తుంటారు. 2009 ఎన్నికల్లో టీడీపీ తరఫున కాలికి చక్రాలు కట్టుకొని ఎన్టీఆర్ ప్రచారం చేశారని... ప్రమాదానికి కూడా గురయ్యాయని ఆయన వర్గీయులు కౌంటర్ ఇస్తుంటారు. అలాంటి వ్యక్తిని తొక్కేసేందుకు టీడీపీ నుంచి చాలా ప్రయత్నాలు జరిగాయన్నది కౌంటర్‌గా వస్తున్న వాదన. ఆయనతోపాటు తండ్రి హరికృష్ణను కూడా పట్టించుకోలేదని అంటారు. అందుకే ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ ఒక వర్గంగా ఉన్నారని చెప్పుకుంటున్నారు. జూనియర్, కల్యాణ్ రామ్ ఇద్దరు ఒకవైపు ఉంటే మిగతా ఫ్యామిలీ అంతా మరోవైపు ఉందని చెప్పుకుంటున్నారు. అందుకే ఈ మధ్య కాలంలో డెవిల్ విడుదల సందర్భంగా రాజకీయాలపై కల్యాణ్ రామ్ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. తాను జూనియర్ కలిసి చర్చించి రాజకీయాలపై ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. దీనిపై డిస్కషన్ జరుగుతుండగానే ఇప్పుడు ఎన్టీఆర్ ఫ్లెక్సీలను బాలకృష్ణ తొలగించడం వివాదం పీక్స్‌కు చేరిందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రధాన మీడియాలో కంటే సోషల్ మీడియాలా ఈ అంశంపై తీవ్ర చర్చ నడుస్తోంది. టీడీపీ వర్గీయులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల మధ్య పెద్ద వారే జరుగుతోంది. ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. పాత విషయాలపై రచ్చ రచ్చ చేస్తున్నారు.

# ఆయనకు మరణం లేదు

**హైదరాబాద్ :** దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా...కుటుంబసభ్యులు నివాళులు అర్పించారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద హిందూపురం ఎమ్మెల్యే నందమూరి కృష్ణ, రామకృష్ణ, హరికృష్ణ కూతురు సుహాసిని, జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్, తారకరత్న సతీమణి అలేఖ్య... అంజలి ఘటించారు. ఉదయాన్నే ఘాట్ కు చేరుకుని నివాళులు అర్పించారు. సీనియర్ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హుస్సేన్ సాగర్ సమీపంలోని ఎన్టీఆర్ ఘాట్ ను సోదరులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ సందర్శించారు. తెల్లవారుజామునే ఘాట్ వద్దకు చేరుకున్న వీరిద్దరూ సీనియర్ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించారు. ఈ క్రమంలో అభిమానులు భారీగా తరలివచ్చారు. జై ఎన్టీఆర్, సీఎం అంటూ నినాదాలు చేశారు.ఎన్టీఆర్ అంటే నవరసాలకు కేరాఫ్ అడ్రస్ అన్నారు ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్.. పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఎన్టీఆర్ కు మరణం లేదన్న ఆయన.. పేదల సంక్షేమానికి అనేక పథకతాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్న బాలకృష్ణ...ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోయాయని గుర్తు చేశారు. పేదల ఆకలి తీర్చిన ఎన్టీఆర్ సంక్షేమ పథకాలనే... అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. ఆత్మ గౌరవంతో తలెత్తుకునేలా చేశారన్న పురంధేశ్వరి ఎన్టీఆర్...తెలుగు ప్రజలు ఆత్మ గౌరవంతో తలెత్తుకునేలా చేశారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పటమట సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కళామతల్లి ఆశీర్వాదం పొందిన అన్నగారు...సంక్షేమానికి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. ఆకలితో అలమటిస్తున్న పేదలకు 2రూపాయలకే కిలో బియ్యం అందించారని తెలిపారు. తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ను గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు

# కలెక్టర్‌పై ఈసీ కొరడా

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ మొదలు కాక ముందే ఓ కలెక్టర్‌పై వేటు పడింది. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల టైంలో జరిగిన అక్రమాలకు ఊతం ఇచ్చారన్న కారణంతో ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. అన్నమయ్య కలెక్టర్‌గా ఉన్న గిరీష్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. తిరుపతి ఉపఎన్నికల టైంలో గిరీష్ తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్నారు. ఎన్నికల సందర్భంగా దొంగ ఓట్లు వేసుకునేందుకు సాయం చేశారన్న ఆరోపణలతో కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఎన్నికకు ఈఆర్‌వోగా ఉన్న గిరీష్ తన లాగిన్ ఐడీని నేతలకు ఇచ్చేశారని ఆరోపణలు ఉన్నాయి.

ఇదే అంశంపై కొన్ని రోజుల క్రితం ఈసీ పర్యటన సందర్భంగా అధికారులు ప్రశ్నించారు. అవేమీ తనకు తెలియవని గిరీషా సమాధానం చెప్పారు. తిరుపతి ఉపఎన్ని సందర్భంగా గిరీషా లాగిన్ ఐడీని ఎవరు ఎందుకు దుర్వినియోగం చేశారో చెప్పాలని విచారణ చేపట్టింది. ఈ విచారణలో గిరీషా లాగిన్ ఐడీ ద్వారా 30 వేలకుపైగా ఎపిక్ కార్డుల్ని అక్రమంగా డౌన్‌లోడ్ చేసినట్టు గుర్తించారు. దీంతో గిరీషాను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. గిరీషాతోపాటు ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ఇతర అధికారుల వివరాలు కూడా పంపించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చింది. జిల్లా యంత్రాంగంతోపాటు రాష్ట్ర ఎన్నికల అధికారిని కూడా ఆదేశించింది.

ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని బీజేపీ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఈసీ రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో ఓటర్ల లిస్ట్‌లో అక్రమాలు జరుగుతున్నాయని గత కొన్ని రోజులుగా ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. అధికారులు వైసీపీ లీడర్లు ఏకమైన ప్రత్యర్థుల ఓట్లను తొలగిస్తున్నారని.. తమకు అనుకూలురైన వారి ఓట్లను దొంగ ఓట్లుగా చేర్పిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. దీనిపై వివిధ స్థాయిలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు కూడా చేశారు. ఈ మధ్య రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యామ్ ఫిర్యాదు చేశారు. ఫామ్ 7 పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని చర్యలు తీసుకోవాలని సాక్ష్యాలతో ఇచ్చారు. ఇప్పుడు గిరీషాపై చర్యలు తీసుకున్న ఎన్నికల సంఘం ఇతర అధికారులపై కూడా దృష్టి పెట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. చాలా మంది అధికారులు వైసీపీ లీడర్లు చెప్పినట్టు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అలాంటి వారందర్నీ ఎన్నికల విధుల నుంచి తప్పించాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

# సీఎంవోకు పలువురు ఎమ్మెల్యేలు, నేతలు

**తాడేపల్లి** పలు పార్లమెంట్ ,అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జీల మార్పులపై సీఎం కసరత్తు చేస్తున్నారు. పలువురు ఇన్చార్జిల మార్పుతో నాలుగో జాబితాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు, నేతలు తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి వచ్చారు. సత్తెన పల్లి ఎమ్మెల్యే ,మంత్రి అంబటి రాంబాబు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వచ్చారు. అక్కడ సీఎంవో లో ధనుంజయరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసారు.

# ఎంపీ టిక్కెట్ల కోసం బీజేపీలో పోటీ

గౌడ్ కుమారుడు విరేందర్ గౌడ్ కూడా చేవెళ్ల టికెట్ ఆశిస్తున్నారు. 2014లో టీడీపీ-బీజేపీ చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేసిన విరేందర్ గౌడ్ మూడో స్థానంలో నిలిచారు. మల్కాజిగిరి లేదా చేవెళ్ల సీట్లలో ఒకటి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఆదిలాబాద్ సీటు కోసం హెూరాహెూరీ

ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీలో ఈసారి పోటీ పెరిగింది. ఒకప్పుడు బీజేపీలో ఎమ్మెల్యే, ఎంపీ క్యాండిడేట్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఉంటే.. ఇప్పుడు క్యాండిడేట్లు పెరిగి టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఆదిలాబాద్ చరిత్రలోనే 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మొదటిసారి ఎంపీ సీటు గెలిచిన బీజేపీ ఆ సీటు దక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం ఆదిలాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ సోయం బాపురావు మరోసారి పోటీ చేయాలని ఆశిస్తుండగా, మరికొందరు లీడర్లు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్తో పాటు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేశ్ బాబు పేర్లు సైతం వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి ముథోల్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రమేశ్బాబు అది రాకపోవడంతో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే రామరావు పటేల్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మద్దతుతో ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

### జహీరాబాద్ నుంచి పోటీ

జహీరాబాద్ సీటుపై కూడా బీజేపీలో పోటీ తీవ్రంగానే ఉంది. ఇక్కడి నుంచి పోటీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తి చూపిస్తున్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. అయితే బీజేపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ కూడా తాను పోటీ చేస్తానని బహిరంగంగానే ప్రకటించారు. ఇక్కడ లింగాయత్ సామాజిక వర్గం ఓట్లు పెద్ద సంఖ్యలో ఉండటంతో ఆ వర్గానికి చెందిన నేత ఒకరు పోటీకి ఆసక్తి చూపడంతో టికెట్ ఎవరికి దక్కనుందనే చర్చ పార్టీలో సాగుతోంది. ఇక మెదక్ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీకి సిద్ధంగా ఉన్నారు.మరో సీనియర్ నేత కూడా పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎవరికి టిక్కెట్లు లబిస్తాయో కానీ మిగతా వారు సహకరిస్తారా లేదా అన్నది సస్పెన్స్ గా మారుతోంది.

### అయోధ్య రామమందిరంపై ప్రత్యేక పోస్టల్ స్టాంప్

రామ్ లల్లా విగ్రహన్ని ప్రతిష్టించే అవకాశం ఉందని శ్రీరామ మందిర నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నృపేంద్ర మిశ్రా చెప్పారు. అరుణ్ యోగిరాజ్ చెక్కిన 51 అంగుళాల విగ్రహం గర్భగుడిలో కొలువుకానుంది. అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి దేశ విదేశాల్లో రాముడి భక్తులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నిర్వాహకులు ఎంపిక చేసినవారికి ఆహ్వాన పత్రికలను పంపారు.

# ఆరు నెలల్లో తెలంగాణలో తిరుగుబాటు

ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. ఈరోజు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ లోక్సభ నియోజకవర్గం సమావేశంలో మాట్లాడిన కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ అవకాశవాదం, దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పేదానికి చేసే దానికి పొంతన లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. బిజెపి ఆదేశాల మేరకు అదానీతో రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో ఆదానీతో కొట్లాడుతూ, తెలంగాణలో మాత్రం అదానీతో ఎందుకు కలిసి పని చేస్తున్నారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అదానీ దొంగ అని విమర్శించిన రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత దావోస్ సాక్షిగా అలాయ్ బలాయ్ చేసుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, ఇప్పుడు రుణమాఫీ దశల వారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు ఆస్తులు సృష్టించిందని పేర్కొన్న కేటీఆర్ బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్ కు అప్పగించామన్నారు. ఎరువుల కోసం రైతులు లైన్లో నిలబడే పరిస్థితులు మళ్ళీ వచ్చాయని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. తెలంగాణ ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నారని, త్వరలోనే కచ్చితంగా తిరగబడతారని, ఆరు నెలల్లో అది జరిగి తీరుతుందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# టీడీపీ పూర్ టు రిచ్ కాన్సెపు

కృష్ణా (ప్రశ్న న్యూస్) ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామం కృష్ణా జిల్లా నిమ్మకూరులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పర్యటించారు. ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 'పూర్ టు రిచ్' కాన్సెప్ట్ను ఆవిష్కరించారు టీడీపీ అధినేత. ఈ కాన్సెప్ట్ లక్ష్యాలను వివరించారు. పేదరిక నిర్మూలన, పేదలను సంపన్నులుగా చేసే లక్ష్యంతో ఈ కాన్సెప్ట్ను రూపొందించినట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో ఈ కాన్సెప్టును పెట్టినట్లు గుర్తుచేశారు. చంద్రబాబు ప్రకటించిన 'పూర్ టు రిచ్' కాన్సెప్ట గురించి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో చర్చ జరుగుతోంది.

### టీడీపీ 'పూర్ టు రిచ్' కాన్సెప్ట ముఖ్యాంశాలు

- సంపద సృష్టించి అది పేదలు అనుభవించేలా చేయడమే పేదరిక నిర్మూలన ప్రాజెక్టు (పూర్ టు రిచ్) ముఖ్య ఉద్దేశం అని చంద్రబాబు చెప్పారు.
- దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందించడం, ఆదాయాన్ని రెట్టింపు చేసే మార్గాలను అన్వేషించడం లక్ష్యం.
- ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో 'పూర్ టు రిచ్' ప్రోగ్రామ్ కింద అభివృద్ధి పనులు చేపడతారు.

ఉదాహరణకు.. నిమ్మకూరు గ్రామంలో మొత్తం 1800 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కానీ, గ్రామంలో ప్రస్తుతం వ్యవసాయం చేస్తోంది 80 మంది మాత్రమే. చాలా మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. గ్రామం నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారున్నారు. వారందరూ స్వగ్రామంలో కుటుంబాలను బాగు చేసే బాధ్యత తీసుకోవాలి. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలి. ప్రభుత్వం ప్రత్యక్షంగా లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా సాయం అందిస్తుంది' అని పూర్ టు రిచ్ కార్యక్రమం గురించి చంద్రబాబు నాయుడు వివరించారు. ఇది ఆరంభం మాత్రమేనని, అందరి ఆలోచనలు తీసుకుని మరిన్ని విధానాలు జోడిస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారు. పేదరిక నిర్మూలన పథకంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిమ్మకూరు, నారావారిపల్లె గ్రామాలను ఎంపిక చేసినట్టు చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం అందించి ఈ రెండు గ్రామాల్లో త్వరలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఇళ్ల పట్టాల పంపిణీతో 5నుంచి 20 లక్షల లబ్ధి

రీయింబర్స్మెంట్ కింద రూ.46.90 కోట్లను గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం వైయస్ జగన్ బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఈ సమయంలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. మహిళా లబ్దిదారులపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరుగుతుందని వివరించారు.

### 31.19 లక్షల మందికి లబ్ధి

గతంలో 5.23 లక్షల మందికి ఈ కార్యక్రమం కింద రూ.54 కోట్లు ఇచ్చామన్నారు. ఈ రోజు 4.23 లక్షల మందికి రూ.47 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పావలా వడ్డీకే ఇలా ఇస్తూ వాళ్ల ఇళ్ల నిర్మాణాల వేగవంతం చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ తరహాలో బహుశ దేశ చరిత్రలో ఎక్కడ జరగలేదన్నారు. ఏకంగా 31.19 లక్షల ఇళ్లు అందిస్తున్నామని.. అందులో ఇప్పటికే 22.25 ల క్షల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. నిజంగా ఎక్కడా కూడా ఎప్పుడు కూడా రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా జరుగుతుందని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలు అవుతుంది. మరో లక్ష అధనంగా అవుతుందన్నారు. దాదాపుగా రూ.3.70 లక్షలు ఖర్చు అవుతుందని వివరించారు.

### రూ 20 లక్షల వరకు ఆస్తి

రూ.1.85 లక్షలు నేరుగా ఇస్తున్నామని మరో 35 వేలు పావలా వడ్డీకే ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఒకవైపు ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇచ్చిన ఒక్కో ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి కనీసం రూ.2.50 లక్షలతో మొదలుపెడితే రూ.20 లక్షల దాకా ఉందన్నారు.

ఇవన్నీ కలిపి దాదాపుగా ప్రతి లబ్దిదారుకు రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల దాకా ఒక ఆస్తిని రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇచ్చేందుకు తనకు అవకాశం దక్కిందన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న అక్కచెల్లెమ్మలకు సక్రమంగా చెల్లించాలని సూచించారు. వాళ్లు కట్టిన వడ్డీ సొమ్మును తిరిగి వాళ్లకు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు.

# ఆహార పదార్థాల కల్తీకి అడ్డుకట్ట పడేనా

## విచ్చలవిడిగా ఆహార పదార్థాల కల్తీ

- పర్యవేక్షక అధికారుల, సిబ్బంది జాడేది
- ఆహార పదార్థాల కల్తీలపై చర్యలేవి.?
- అకలి తిర్చుకునేందుకు కాలకూట విషాన్ని తింటున్న జనాలు
- పత్త లేని ఫుడ్ ఇన్స్పెక్టర్లు, అంతా మామూళ్ల మయమేనా.?
- శాంపిల్స్ టెస్ట్ చేస్తారు, రిపోర్టులు దాచిపెడతారు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాలేకడుపుకు మండే గంజి అనే నానుడి దారిమళ్ళీ కాలే కడుపుకు కల్తీ ఆహారంగా మారింది. ప్రభుత్వ అలసత్వంతో పర్యవేక్షణ కరువైన నేపథ్యంలో కల్తీ రాయుళ్ళ ఆగడాలు హెచ్చుమిరి బహిరంగ మార్కెట్లో కల్తీ ఆహర పదార్థాలు రాజ్యమేలుతున్నాయి. పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యాని పాయింట్లు, కర్రీ పాయింట్లకు అలవాటు పడిన జనాలు కాలకూట విషతుల్యమైన ఆహరంతో కడుపు కుంటున్నారు, తప్ప దానితో సంక్రమించే పరిణామాలను పట్టించుకోవడం లేదు. మారిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా సమయానుభావంతో రెడిమేడ్ ఫుడ్ కు అలవాటు పడిన జనాలకు కల్తీపై ఆలోచించేంత సమయం లేక పోవడం దురదృష్టకరం. దీంతో ఆహర పదార్థాల తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించక, కేవలం నోటికి ఇంపైన ఆహారం పదార్థాల తయారీలో భాగంగా పలు రసాయణాలు వాడుతు విషతుల్యమైన ఆహారాన్ని తయారు చేసి విక్రయిస్తు కొట్లకు పడగలెత్తుతున్నారు. అలాగే కొన్ని ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ఎంత కాలంలోగా వినియోగించాలనే వంటి వివరాలను ముద్రించకుండానే విక్రయించడం గమనార్హం. అలాగే సుగంధ ద్రవ్యాలు, నెయ్యి, డాల్డా, పోపు గింజలు, మసాల దినుసులు, పొడులు, పసుపు, కారం, తదితర వస్తువులతో పాటు పచ్చళ్ళు, తదితర వస్తువులను పాలిథిన్ ప్యాకెట్లలో ప్యాక్ చేసి హెూల్సెల్, రిటైల్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఆయా షాపుల నుంచి దుకాణాల ద్వారా వినియోగదారులకు చేరుతున్నాయి. పాలల్లో డిటర్జంట్ పొడి, యూరియా, గంజి కలిపి కల్తీ చేస్తున్నారు. తేనెలో పంచదార, (చక్కర) బెల్లం పాకం కలుపుతున్నారు. ఐస్క్రీంలో వాషింగ్ పౌడర్లు, పండ్లపై మైనంను పూతగా పూస్తున్నారు. ఉప్పులో సుద్దపొడితో కల్తీచేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వశాఖలైన తూనికలు - కొలతలు, పౌర సరఫరాలు, కల్తీ నిరోధక శాఖ, విజిలెన్స్, వాణిజ్య పన్నులశాఖ అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించలేక పోతున్నారు

### కనీస నాణ్యత ప్రమాణాలు కరువు..

నేడు విచ్చలవిడిగా పెరిగిపోయిన ఆహార పదార్థాల తయారీ కేంద్రాలలో ఉత్పత్తిదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఎండబెట్టిన బొప్పాయి గింజలను మిర్యాలుగా కనిపించేందుకు వ్యాక్ఆక్సైడ్ను కలిపి ఎండలో ఆరబెట్టి కల్తీ చేస్తున్నారు. పసుపులో తౌడు, టీపొడిలో రంపపు పొట్టుతోపాటు కారంపొడిలో కాల్చిన ఇటుకల పొడిని కల్తీగా వాడుతున్నారు. గసగసాల్లో గోధుమ రవ్వ, చెక్కరలో బియ్యం రవ్వను కలుపుతున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలను పాలిథిన్ కవర్లలో ప్యాక్ చేసి తయారీ, ఎక్స్పైరీ తేదీ, బ్యాచ్ నంబర్ ముద్రించకుండానే మార్కెట్లో విక్రయిస్తు న్నారు. దీంతో ప్రజలు వాటిని కొనుగోలు చేసి వ్యాధుల బారిన పడుతున్నారు.

### అనుమతులు లేకుండానే తయారీ..

ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించేందుకు ఆహార నాణ్యత, ప్రమాణాల చట్టం 2006ను అనుసరించి ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నియంత్రణ సంస్థను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎలాంటి ప్యాకేజీ ఆహార పదార్థాలను ఉత్పత్తి, మార్కెటింగ్ చేయాలన్నను ఈ సంస్థ నుంచి తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. కాని నేడు ఆహార పదార్థాల తయారీదారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు లేకుండానే తయారు చేసి విక్రయిస్తున్నారు. వంట నూనెలు నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరుకుల చట్టం 1955, ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, తదితర చట్టాలు అమలులో ఉన్నప్పటికిని అధికారులు కల్తీలను అరికట్ట లేకపోతున్నారు.

### అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు..

ఆహార పదార్థాల కల్తీతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇలాంటి ఆహార పదార్థాలు ఎక్కువ కాలం తీసుకోవడం వల్ల శరీరానికి తీవ్ర నష్టం జరుగుతుంది. కల్తీ ఆహార పదార్థాల్లో హానీకరమైన రంగులు, రసాయనాలు వాడడం వల్ల ప్రాణాంతక కేన్సర్కు దారి తీస్తుంది. అలాగే మరికొన్ని కల్తీ ఆహార పదార్థాల వల్ల గుండె, మూత్రపిండాలు, కాలేయం పాడై ప్రాణాంతకంగా మారుచున్నాయి. కల్తీ వల్ల విరేచనాలు, కడుపునొప్పి, కీళ్ల నొప్పుల భారిన పడి సతమతమవుచున్నారు. మరికొన్ని కల్తీ ఆహార పదార్థాల వల్ల మెదడు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. కల్తీ ఆహార పధార్థాలను ఆకర్షణీయంగా, రుచిగా తయారు చేయడానికి ఎన్నో రంగులు, రసాయనాలను కలుపుతున్నారు. కల్తీ ఆహార పదార్థాల్లో అల్యూమినియం, పొటాషియం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల మెదడు, ఎముకలు దెబ్బతింటాయి. జీర్ణాశయం దెబ్బతిని అల్సర్కు కారణమవుతాయి. కల్తీ ఆహారం వల్ల చర్మంపై దద్దుర్లు, మచ్చలు ఏర్పడే అవకాశం ఉంటుంది.

### పర్యవేక్షక సిబ్బంది కొరత..

ఆహార పదార్థాలను తనిఖీ చేయడానికి, నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించడానికి ఫుడ్ ఇన్స్పెక్టర్ల కొరత అధికంగా ఉండడంతో ఇదే అదునుగా భావించి కల్తీ రాయుళ్లు పెట్రేగిపోతున్నారు. ముఖ్యంగా నెయ్యి, డాల్డా, వంటనూనెలు, మసాల పొడులు, పోపు గింజలు, అల్లం వెల్లుల్లి, పసుపు, కారం, తదితర ఆహార పదార్థాలను అనుమతి లేకుండా ప్యాకింగ్ చేసి మార్కెట్లోకి వదులుతున్నారు. చిన్న చిన్న పరిమాణంలో ప్యాకెట్లను తయారు చేసి రూ.5, రూ.10 లకే పట్టణ, గ్రామీణ పేద, మధ్య తరగతి ప్రజలకు విక్రయిస్తున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు వాటిని కొనుగోలు చేసి ఉపయోగిస్తున్నారు. అనుమతులు లేని ప్యాకెజీ ఆహార పదార్థాలను విక్రయించడం వల్ల రిటైల్ షాపు నిర్వాహకులకు కూడా అధిక శాతం లాభం ఉండడంతో షాపుల నిర్వాహకులు వినియోగదారులకు కల్తీ ఆహార పదార్థాలనే అంటగడుతున్నారు. ప్రభుత్వ సంస్థల అనుమతి పొంది నిర్ణీత ప్రమాణాలు పాటించే బ్రాండెడ్ ఉత్పత్తిదారులు చిన్న సైజు ప్యాకెట్లను తయారు చేయకపోవడంతో కల్తీ వ్యాపారులకు ఇది ఒక వరంగా మారింది. నాణ్యత ప్రమాణాలు లేని పదార్థాలను వినియోగిస్తు ఎప్పటికప్పుడు కల్తీ ఉత్పత్తిదారులు కొత్త కొత్త పేర్లతో మార్కెట్లోకి వారి ఉత్పత్తులను చేరవేస్తున్నారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ప్రభుత్వం వెంటనే ఈ కల్తీల వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ప్రజలపై భారం వద్దు

తెలంగాణను ప్రజాస్వామిక, సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే ప్రజా పాలన లక్ష్యమని వివరించారు. ప్రజలకు మేలు చేయడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు రెవెన్యూ శాఖలో ఉన్నటువంటి భూముల లీజు గడువు దాటిన వాటిపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు చెందాల్సిన ఆస్తులు కొద్ది మంది చేతుల్లో ఉండటానికి వీలులేదని, ప్రభుత్వ ఆస్తులు ప్రజలకు చెందాలన్నారు.

### ధరణితో ప్రజల హక్కులను కాలరాయొద్దు

గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో కాస్తు కాలం తొలగించి రైతుల హక్కులను కాలరాసిందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండొద్దని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రతి సంవత్సరం జమా బంధీ చేసేవారని గుర్తు చేశారు. 2014 తరువాత ఆ విధానం పాటించకుండ ఐదారు సంవత్సరాలు రెవెన్యూ సదస్సలు నిర్వహించకుండ జమా బంధీని నిలుపుదల చేయడం వల్ల ఆనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి సాఫ్ట్వేర్ తీసుకొచ్చి ప్రభుత్వ, అసైన్డ్, మాన్యం, ఎండోమెంట్, ఆనేక త్యాగాలు, పోరాటాలు చేసిన ఫలితంగా వచ్చిన చట్టాల ద్వారా వచ్చిన భూములను పార్ట్ బి లో పెట్టి ఆ రైతుల హక్కులను కాలరాసిందన్నారు. పార్ట్ బిలో ఉన్న భూములను క్లియర్ చేయడానికి కావాల్సిన సిస్టం కూడా లేకుండా చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరణి వల్ల ప్రజలకు సంబంధించిన భూములు కొంత మంది ఆధీనంలోకి వెళ్లాయని, అదే విధంగా ప్రభుత్వ భూములు సైతం కొద్ది మంది చేతుల్లోకి వెళ్లాయని వాటిని గుర్తించి తిరిగి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. 2014 సంవత్సరం వరకు రాష్ట్ర వ్యాప్తంగా అసైన్ చేసి పంపిణీ చేసిన భూముల వివరాలు? 2014 నుంచి 2024 సంవత్సరం వరకు గత ప్రభుత్వం వెనక్కి తీసుకున్న భూములు? వాటిని ఏ అవసరాల కోసం వాడారు? వెనక్కి తీసుకున్న భూముల్లో మిగిలి ఉన్న భూమి ఎంత? అన్ని వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖను అదేశించారు.

### తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే

తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే జరిగిందని డిప్యూటి సీఎం వివరించారు. 1945-1952 మధ్యన జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం, ఆతరువాత జరిగిన నక్సల్ బరి ఉద్యమం, 1969 తెలంగాణ పోరాటం ఇలా అనేక పోరాటాలు భూమి కోసమే జరిగాయని ఆపోరాటాల ఫలితంగా గత ప్రభుత్వాలు చట్టాలు తెచ్చి టెనన్సీ యాక్ట్, భూ సంస్కరణల చట్టం ద్వారా రైతులకు భూములపై హక్కలు కల్పించారని చెప్పారు. ఈ హక్కులను ధరణి పేరిట కాలరాయడం సరికాదన్నారు. 2004- 2009 మధ్య ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నక్సల్స్ తో జరిపిన చర్చలు ప్రజా సంఘాల నాయకులు చేసిన 104 రికమండేషన్స్ లో 93 రికమండేషన్స్కు కోనేరు రంగారావు కమిటి ద్వారా చట్టాలు చేసి భూ సమస్యలు పరిష్కారం కొరకు సీసీఎల్ఏ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రత్యేక అధికారులు నియమించినట్టు గుర్తు చేశారు. ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలతో చేసిన చట్టాల ద్వారా భూమిపై ప్రజలు తెచ్చుకున్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీతో 5నుంచి 20 లక్షల లబ్ధి

జాబితాలో 21 స్థానాలకు ఇంఛార్జీలను ప్రకటించిన విషయం తెలిసిందే.

### అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జీలు వీరే

- జీడీ నెల్లూరు (ఎస్సీ): ఎన్ రెడ్డప్ప - శింగనమల (ఎస్సీ): ఎం. వీరాంజనేయులు - తిరువూరు (ఎస్సీ): నల్లగట్ల స్వామిదాసు - కొవ్వూరు (ఎస్సీ): తలారి వెంకట్రావు - నందికొట్కూరు (ఎస్సీ): సుధీర్ ధార - గోపాలపురం (ఎస్సీ): తానేటి వనతి (హెూంమంత్రి) - చిత్తూరు పార్లమెంట్ (ఎస్సీ): కె నారాయణస్వామి - మడకశిర(ఎస్సీ): ఈర లక్కప్ప - కనిగిరి: దద్దాల నారాయణయాదవ్

ఆంధ్రప్రదేశ్ రాష్టంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార పార్టీ అభ్యర్థులను ప్రకటించడంలో ముందుంది. ఇప్పటికే సగం కంటే ఎక్కువ మంది అభ్యర్థులను ఖరారు చేసింది. మరోవైపు, ప్రతిపక్షాలను ఎండగడుతూ వైసీపీ అధినే, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోపాటు మంత్రులు, వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళుతున్నారు. ఇక, టీడీపీ, జనసేన అభ్యర్థులను ప్రకటించేందుకు సుదీర్ఘ చర్చలు సాగుతున్నాయి. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పలుమార్లు చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అయితే, బీజేపీతో కలిసి వెళ్లాలా? లేదా? అనేదానిపై ఈ రెండు పార్టీలు స్పష్టమైన నిర్ణయానికి రావడం లేదు. బీజేపీ కూడా జనసేనతో పొత్తు కొనసాగుతోందని చెబుతున్నప్పటికీ.. టీడీపీతో పొత్తుపై స్పష్టమైన ప్రకటన ఇవ్వడం లేదు. ఈ క్రమంలో అభ్యర్థులను ఖరారు చేయడంలో ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# అయోధ్య రామయ్యకు సిరిసిల్ల బంగారు చీర

మన తెలంగాణ నుంచి అయోధ్య రాములోరికి బంగారు చీరను కానుకగా పంపిస్తున్నారు. తన చేతుల మీదుగా ఎన్నో అద్భుత కళాఖండాలను ఆవిష్కరించిన సిరిసిల్ల నేతన్న వెల్ది హరిప్రసాద్ తన చేతులతో స్వయంగా తయారు చేసిన బంగారు చీరెను రాములోరికి కానుకగా పంపిస్తున్నారు. కేవలం బంగారంతో నేయటమే ఈ చీరకున్న ప్రత్యేకత కాదండోయ్ శ్రీరాముని చిత్రంతో పాటు చీరలోనే రామాయణ ఇతివృత్తం మొత్తం తెలియజేసేలా పలు చిత్రాలను పొందుపర్చటం అసలు ప్రత్యేకత. 8 గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండితో తయారు చేసిన చీర అందరినీ అబ్బురపరుస్తోంది. ఇప్పటికే బంగారు చీరను నేసి అందరినీ అబ్బురపర్చిన హరిప్రసాద్ ఇప్పుడు రాములోరి కోసం రామయణ ఇతివృత్తాన్ని ఇనుమడించి బంగారు చీరను నేసి అందరి చేత శెభాష్ అనిపించుకుంటున్నారు. అయితే ఈ బంగారు చీరను ఈనెల 26న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అందించనున్నారు. ప్రధాని చేతుల మీదుగా రాముడి పాదాల చెంత చీరను ఉంచనున్నారు.హరి ప్రసాద్ స్వయాన తయారు చేసిన బంగారు చీరను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పరిశీలించారు. అద్భుతంగా చీరను తయారు చేసిన హరిప్రసాద్ను అభినందించారు. శాలువాతో హరి ప్రసాద్ను సత్కరించారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సిరిసిల్ల నేతన్న హరిప్రసాద్ స్వయానా తన చేతులతో తయారు చేసిన బంగారు చీర చాలా బాగుందన్నారు. ఈనెల 26న ప్రధానికి చీరెను అందించనున్నారని ప్రధాని చేతుల మీదుగా శ్రీరాముడి పాదాల చెంతను ఉంచేందుకు సిద్ధమవడం సంతోషంగా ఉందన్నారు బండి సంజయ్. గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసిన చరిత్ర సిరిసిల్లదన్నారు. ఇంతటి గొప్ప నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# నేను రైతు బిడ్డను, అదే నా స్వప్నం

సాయం చేస్తున్న అన్నదాతలకు ప్రపంచం అంతా అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. తెలంగాణలోని ఓ మారుమూల గ్రామంలోని రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు అన్నదాతల కష్టాలు తెలుసని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే భారతదేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని రైతుల ఆత్మహత్యలు అనేది అతిపెద్ద సమస్యగా మారిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు రాక, ఆధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు సరైన లాభాలు గడించలేకపోతున్నారని వివరించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని స్పష్టం చేశారు. అన్నదాతలకు ప్రభుత్వమే రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం అందిస్తోందని పేర్కొన్నారు. అన్నదాతలకు కార్పొరేట్ సంస్థల తరహాలో లాభాలు వస్తే ఆత్మహత్యలనేవే ఉండవని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అలా జరిగినప్పుడు రైతులు ఆత్మహత్యలను 99 శాతం నివారించగలమని స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు మంచి లాభాలు రావాలన్నది తన స్వప్నమని స్పీచ్ ద్వారా వెల్లడించారు. ప్రపంచ దేశాలు అన్నదాతలకు అండగా ఉండి వ్యవసాయ రంగానికి చేయూతనివ్వాలని సదస్సులో పాల్గొన్న పెద్దలకు రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి స్పీచ్కు సదస్సులో పాల్గొన్న నేతలు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# నాంపల్లి కోర్టు సంచలన తీర్పు

కట్నం కోసం వేధింపులకు గురి చేశాడు. తీవ్రంగా వేధించినం ఇంజమ్ హక్ 2018లో తన భార్యను చివరికి కిరాతకంగా హతమార్చాడు.దీంతో మృతురాలి తరపు కుటుంబసభ్యుల ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఈ కేసుకు సంబంధించి నిందితుడే అదనపు కట్నం గురించి చిత్ర హింసలు పెట్టి చివరికి చంపినట్టుగా పోలీసులు అన్ని సాక్ష్యాధారాలను న్యాయస్థానానికి సమర్పించారు. కేసుపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అన్ని సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడిని న్యాయస్థానం దోషిగా తేల్చింది. అంతేకాకుండా ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పును వెలువరించింది. అయితే హైదరాబాద్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒక నిందితుడికి ఉరిశిక్ష విధించడం ఇప్పుడు సర్వత్రా సంచలనంగా మారింది.



## ట్రైలర్‌తో అదరగొట్టిన..
# ఊరుపేరు భైరవకోన!

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ..ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు.సందీప్ కిషన్ , వర్ష బొల్లమ్మ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. కన్నులతో చూసేది కొంచెమే..గుండెల్లో లోతే కనిపించెనే..అంటూ హీరోయిన్ అందం గురించే వర్ణించే సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. గరుడపురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవ కోన.. భగవంతుడి ఆధీనంలో లేనిది కర్మ సిద్ధాంతం.. లిఖించబడ్డదే జరుగుతుంది. రక్తపాతం జరగనీ అంటూ గూస్‌బంప్స్ తెప్పించే సంభాషణలతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ భైరవకోనలో ఏం జరిగిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచేస్తుంది. ఏఎంబీ సినిమాస్‌లోని స్క్రీన్ 2లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్జయిటింగ్‌గా చూస్తున్నారు.

ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం ఈ మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు.ప్రేక్షకుల్లో ఈ ట్రైలర్ ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. చాలా రోజులుగా హిట్ లేని సందీప్ కిషన్ ఈ మూవీతో సూపర్ హిట్ కొట్టబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఇందులో సందీప్ కు జోడీగా వర్ష బొల్లమ్మ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'నిజమే నే చెబుతున్నా' లిరికల్ వీడియో సాంగ్ కు భారీ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాకు శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా ఈ మూవీని నిర్మించారు

## చిరుకు పద్మవిభూషణ్
# ప్రకటించే ఛాన్స్

### సోషల్ మీడియాలో వార్తతో అభిమానుల్లో ఆనందం



మెగాస్టార్ చిరంజీవిని మరోసారి పద్మ పురస్కారం వరించనుందన్న ప్రచారం సాగుతోంది. పద్మ అవార్డుల్లో అత్యున్నత పురస్కారంతో ఆయన్ను సత్కరించాలని భారత ప్రభుత్వం సిద్ధం అయినట్లు సమాచారం. చిరంజీవిని 2006లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రజలకు ఆయన చేసిన సేవలకు గాను, సినిమాలతో ప్రేక్షకులను కొన్నేళ్లుగా అలరిస్తున్న అందుకు గాను పద్మ పురస్కారంతో గౌరవించింది. ఇప్పుడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి దేశంలో రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే... అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు. ప్రతి ఏడాది రిపబ్లిక్ డేకి ముందు రోజు పద్మ పురస్కారాలు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ప్రకటించబోయే పేర్లలో చిరంజీవి పేరు ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. కరోనా సమయంలో ప్రపంచమంతా స్తంభించింది. అన్ని రంగాల్లో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందుకు చిత్రసీమ ఏమీ అతీతం కాదు. ఆ కష్ట కాలంలో చిరంజీవి ముందడుగు వేశారు. ఇండస్ట్రీ ప్రముఖులను ఏకం చేసి పెద్దన్న పాత్ర పోషించారు. లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన సినీ కార్మికులకు, విలేకరులకు నిత్యావసర సరుకులు అందించారు. వ్యక్తిగతంగా కొంత మందికి ఆయన సాయం చేశారు. సకాలంలో ఆక్సిజన్ లభించక ఇబ్బందులు పడుతున్న సామాన్యుల కోసం ఆక్సిజన్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు అంబులెన్స్ సర్వీసులు నడిపారు. ఈ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు తెలిసింది. సోషల్ మీడియాలో ప్రచారం మెగా అభిమానులకు అమితానందం కలిగిస్తోంది. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణ తరానికి చెందిన హీరోలు రెండు, మూడు వందల సినిమాలు చేశారు. అయితే... ప్రస్తుతం, ఈ తరంలో తెలుగులో అత్యధిక సినిమాలు చేసిన అగ్ర హీరో చిరంజీవి అని చెప్పాలి. హీరోగా 150కు పైగా సినిమాలు చేశారు.

# ధనుష్ హీరోగా ..
# శేఖర్ కమ్ముల కొత్త సినిమా



చాలామంది దర్శకులు అగ్ర నటులతో పనిచేస్తూ, పెద్ద బడ్జెట్ సినిమాలు తీస్తూ పేరు తెచ్చుకుంటారు, కానీ చిన్న బడ్జెట్ తో సృజనాత్మకమైన సినిమాలు తీసి అగ్ర దర్శకులతో సమానంగా పేరు తెచ్చుకున్న దర్శకుడు ఎవరైనా వున్నారు అంటే, అది ఒక్క శేఖర్ కమ్ముల మాత్రమే. అతను తీసిన ప్రతి సినిమాలోనో ఒక మంచి సందేశం ఉంటుంది, వినోదం ఉంటుంది, అలాగే తెలుగుదనం ఉంటుంది. తాను రాసుకున్న కథలకి వెండితెర మీద ఒక రూపం కల్పించి, ప్రేక్షకుల మదిలో కలకాలం ఉండేట్టు చిత్రాలు తీయగల దిట్ట శేఖర్ కమ్ముల. శేఖర్ కమ్ముల ఇప్పుడు తమిళ నటుడు ధనుష్‌తో సినిమా చేస్తున్నారు. దీనికి సునీల్ నారంగ్, పుష్కర్ రామ్ మోహన్ రావులు నిర్మాతలుగా వున్నారు. తెలుగు అగ్ర నటుల్లో ఒకరైన నాగార్జున ఈ సినిమాలో ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొదలయ్యింది. ఈమధ్యనే 'యానిమల్' లో నటించి, సంచలనం సృష్టించి నేషనల్ క్రష్ గా పేరుగాంచిన రష్మిక మందన్న ఇందులో కథానాయిక. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాకుండా, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది. ఇది దర్శకుడు శేఖర్ కమ్ముల కెరీర్ లో ఒక మైలురాయి గా నిలబడే సినిమా. ఇంతకు ముందు నిర్మాత సునీల్ నారంగ్ తో 'లవ్ స్టోరీ' సినిమా చేశారు. అదే నిర్మాతలతో మళ్ళీ జతకట్టి ఈ ధనుష్ సినిమా చేస్తున్నారు. ఇప్పుడు తెలుగు దర్శకులతో సినిమాలు చేయడానికి ధనుష్ ఆసక్తి చూపిస్తున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్' చేశారు. అది ఆయనకు తొలి తెలుగు సినిమా. నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఇంకో సినిమా అంగీకరించారు. రెగ్యులర్ షూటింగ్ కూడా స్టార్ట్ చేశారు. ధనుష్ మీద కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు.



# నటి వేదిక కీలక భూమికలో ఫియర్

కథానాయిక వేదిక ప్రధాన పాత్ర పోషిస్తున్న 'ఫియర్' చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభం అయ్యింది. ఈ సినిమాకి హరిత గోగినేని దర్శకత్వం చేస్తుండగా, దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఉంటుందని దర్శకురాలు హరిత గోగినేని చెపుతున్నారు. ఇందులో అరవింద్ కృష్ణ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభోత్స వానికి సీనియర్ నటుడు మురళీ మోహన్, దర్శకుడు కరుణాకరన్ ముఖ్య అతిథులుగా వచ్చి టీముకి తమ అభినందనాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకుమాను, బిగ్ బాస్ ఫేమ్ సోహైల్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సినిమా షూటింగ్ గురించి ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను అని కథానాయకురాలు వేదిక చెప్పింది. ఎందుకంటే ఇలాంటి ఒక సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రం చెయ్యడం తనకి ఇదే మొదటిసారి అని చెప్పింది. ఆమె పాత్రలో ఎన్నో వైవిధ్యాలు వుంటాయని, అలాగే తన నటనని కనపరిచే చిత్రం ఇది అవుతుందని చెప్పింది. ఇంతకు ముందు తెలుగులో 'కాంచన', 'రూలర్' సినిమాల్లో నటించాను, అలాగే ఓ వెబ్ సిరీస్ చేశాను కానీ సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదు. ఇప్పుడు దర్శకురాలు హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేసి ఈ కథ నాకు చెప్పినప్పుడు నేను బాగా ఇంప్రెస్ అయ్యాను. 'స్టోరీ, క్యారెక్టర్స్ డిజైన్ లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారు. కొత్త డైరెక్టర్ అని నాకు అనిపించలేదు. అవార్డ్ విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్ తో ఈ 'ఫియర్' సినిమా చేస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం', అని చెప్పింది వేదిక.

## విడుదలకు ముందే
# దేవర ఓటిటి రైట్స్

ఓటీటీ రైట్స్, శాటిలైట్ రైట్స్ కోసం పోటీ మొదలయిపోతోంది. ఇప్పటికే ఎన్నో సినిమాల విషయంలో అదే జరిగింది. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి 'దేవర' కూడా యాడ్ అయ్యింది. ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో మూవీ అని తెలియగానే ప్రేక్షకుల్లో విపరీతంగా ఆసక్తి పెరిగిపోయింది. ఇక ఇందులో ఎన్‌టీఆర్ లుక్‌తో పాటు టైటిల్ రివీల్ చేయగానే ఫ్యాన్స్ అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. అప్పటినుండే ఈ మూవీ ఓటీటీ రైట్స్ కోసం సంస్థలు పోటీపడ్డాయి. ÷నైల్‌గా 'దేవర' ఓటీటీ రైట్స్‌ను రికార్డ్ ప్రైజ్‌తో నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుందని సమాచారం. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో ఇప్పటికే 'జనతా గ్యారేజ్' సినిమా వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఒక మంచి మెసేజ్ ఓరియెంటెడ్ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్‌ను జోడించి హిట్ కొట్టడం కొరటాల శివ స్టైల్. అలాంటి ఈసారి ఎన్‌టీఆర్‌తో 'దేవర' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదలయినప్పటి నుండి కొరటాల ముందు సినిమాల్లో లేని డిఫరెంట్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయని ప్రేక్షకులు బలంగా నమ్మడం మొదలుపెట్టారు. పైగా ఇందులో వైలెన్స్ కూడా బాగానే ఉంటుందని దర్శకుడు చెప్పుకొచ్చాడు. దానికి తగినట్టుగానే తాజాగా విడుదలయిన 'దేవర' గ్లింప్స్ కూడా పూర్తి యాక్షన్‌తో ఉంది.




## విశ్వక్‌సేన్..
# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి




మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. విశ్వక్ సేన్ 11 గా వస్తోన్న ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇటీవలే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. విశ్వక్ సేన్ ఊరమాస్ అవతార్‌లో చేతిలో పందెం కోడి పట్టుకుని కనిపిస్తున్న కొత్త లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి. షూటింగ్ మొత్తం ఈ నెల చివరి నాటికి పూర్తి కానుంది. షూట్ పూర్తవగానే విశ్వక్‌సేన్ ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టనున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌ను నెక్ట్స్ లెవల్‌లో చూపించబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్, లుక్స్ చెబుతున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ సింగిల్ సుట్టంలా సూసి పోకలా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

## ఈనెల 21న విశ్వేశ్వరయ్య భవన్‌లో

# టీజేఎస్ రాష్ట్ర సదస్సు

- హాజరుకానున్న పార్టీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కోదండరాం
- రాష్ట్ర విభజన హామీల అమలు, కేంద్రం వివక్షతపై కీలక చర్చ
- ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సదస్సు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జనసమితి పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈనెల 21న ఆదివారం ఉదయం 10 గంటలకు ఖైరతాబాద్ పరిధిలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్'లో పార్టీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు. రాష్ట్ర విభజన హామీల అమలు - కేంద్ర ప్రభుత్వ వివక్షతపై రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఇప్పటికే టీజేఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కోదండరాం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర నాయకులు, యువజన సమితి, విద్యార్థి జన సమితి నేతలు తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీలోనూ ఇలాంటి మార్పే కావాలి : కోదండరాం

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతో కలిసిపోయి ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్నారని టీజేఎస్ ప్రెసిడెంట్ కోదండరాం కితాబునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇలాంటి మార్పే రావాలని తాము కోరుకుంటున్నామన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఆంక్షలు, భయం చూశామని, డిసెంబర్ 3 నుంచి తల మీది నుంచి భారం దిగిపోయినట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. రాజకీయ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు తమ ఫోన్లు స్వేచ్ఛగా వినియోగించుకుంటూ ఎలాంటి ట్యాపింగ్ భయం లేకుండా మాట్లాడుకోగలుతున్నామన్నారు. నాలుగో తేదీన వేతనాలు వచ్చినందుకు ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

### ప్రజా అండతో సఫలమయ్యాం..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరసన వ్యక్తం చేసిన వారిపై కేసులు పెట్టిందని, అందుకే నియంతృత్వాన్ని ఓడించాలని తాము పోరాటం చేశామని, ఈ మేరకు ప్రజల సపోర్టుతో సఫలమయ్యామన్నారు. నియంత పోకడలే గులాబీ సర్కార్ అధికారం కోల్పోయేందుకు ప్రధాన కారణమన్నారు. రాజకీయ కక్షలతో పెట్టిన కేసులను ఎత్తివేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కోదండరాం విజ్ఞప్తి చేశారు.



### తెలంగాణపై మోదీ విద్వేషం..

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రధాని మోదీ తప్పుబట్టారని, అందుకే ఆయన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే కాజీపేట రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారన్నారు. విభజన హామీలపై కేంద్రం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఫలితంగా రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. నిర్ణయించామన్నారు.

### తెలంగాణ ప్రజలకు టీజేఎస్ జేజేలు..

విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగే 'నియంతను గద్దె దించిన తెలంగాణ ప్రజలకు జేజేలు, రాష్ట్ర విభజన హామీలు కేంద్ర-ప్రభుత్వ వివక్షతపై సదస్సులో చర్చిస్తామన్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడుస్తున్నా విభజన హామీలను మాత్రం కేంద్రం అమలు చేయలేదన్నారు. ఈ మేరకు గత బీఆర్ఎస్ సర్కార్ కేంద్రంతో అమలు చేయించేందుకు విఫలమైందన్నారు.

### తెలంగాణ జనసమితి డిమాండ్స్..

1. కృష్ణ జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా లెక్కలు తీయాలి
2. ఉద్యోగుల విభజన పూర్తి చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలి
3. పెండింగ్ లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థలను, ఆస్తులను విభజించాలి
4. హార్టీ కల్చర్ యూనివర్శిటీని వెంటనే ఏర్పాటు చేయాలి
5. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని, ఖాజీ పేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తక్షణమే ఏర్పాటు చేయాలి

## ఆ ఎమ్మెల్యేది నోరా డ్రైనేజా

### - కొడాలి నానిపై చంద్రబాబు ఫైర్



**గుడివాడ (ప్రశ్న న్యూస్)** తెలుగు దేశం - జనసేన పార్టీ కలిశాయని తెలియగానే వైసీపీ నేతల్లో దడ మొదలైందని చంద్రబాబు అన్నారు. అప్పటి నుంచి ఏ సర్వే చూసినా టీడీపీ-జనసేన కూటమే గెలుస్తుందని తేల్చుతున్నాయని అన్నారు. ఆ విషయం తెలిసి జగన్ కు నిద్ర పట్టడం లేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అందుకే 90 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చుతున్నారని అన్నారు. రాజకీయాల్లో ఎక్కడా తాను ట్రాన్స్‌ఫర్లు చూడలేదని జగన్ మాత్రం ఇక్కడి చెత్త అక్కడ.. అక్కడి చెత్త ఇక్కడికి మార్చుతున్నారని అన్నారు. ఒకచోట చెల్లని వారు మరో చోట ఎలా పనికి వస్తారని చంద్రబాబు నిలదీశారు. మరో 83 రోజులే ఈ ప్రభుత్వానికి సమయం ఉందని, ఆ తర్వాత వైసీపీని భూస్థాపితం చేసేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలోని గుడివాడ నియోజకవర్గంలో చంద్రబాబు రా.. కదలిరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు సీఎం జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిపై కూడా చంద్రబాబు సెటైర్లు వేశారు. ఆయనది నోరా డ్రైనేజా అని ఎద్దేవా చేశారు. ఎంత ఫినాయిల్ వేసి కడిగినా అతని నోరు మురికి కాలువే అని ఎగతాళి చేశారు. నోరు తెరిస్తే బూతులు మాట్లాడుతుంటాడని.. ఎంత బూతులు మాట్లాడితే అంత పెద్ద నాయకులు అవుతారని అనుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. తన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని.. నాకే పాఠాలు చెప్తారా? చూపిస్తా అంటూ చంద్రబాబు మాట్లాడారు.

### సీఎం పదవికి జగన్ అనర్హుడు

"ముఖ్యమంత్రి పదవికి అర్హతలేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. బూతు శ్రీ అయిన వ్యక్తికి ఎమ్మెల్యే పదవి బూతురత్నకు ఎంపీ పదవి బూతుసామ్రాట్ అయితే మంత్రి పదవి ఇదీ ఈనాడు రాష్ట్రంలో సాగుతున్న రాజకీయం. ఎంపీలంటే పార్లమెంట్ లో మాట్లాడి కేంద్రాన్ని మెప్పించి రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకురావాలి. కానీ ఇక్కడున్న సైకో అవన్నీ అవసరం లేదంటున్నాడు చంద్రబాబుని తిట్టావా పవన్ కల్యాణ్ ను తిట్టావా లోకేశ్ ను తిట్టావా అవేవీ చేయలేదు కాబట్టి నీకు టిక్కెట్ ఇవ్వను అన్నాడు ఇక్కడున్న ఎంపీని. అదీ వీళ్ల రాజకీయం. బీసీ ఎంపీ కర్నూల్ నుంచి మాట్లాడుతున్నాడు ఐదేళ్లలో ముఖ్యమంత్రినే కలవలేదు అపాయింట్ మెంటే ఇవ్వలేదు అంటున్నాడు. బలహీనవర్గాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఎంపీ ఈ ముఖ్యమంత్రి ఎంత అహంభావో అహంకారో చెప్పకనే చెప్పాడు. మరొకడేమో సంక్రాంతి సంబరాలని చెప్పి, పేదలకు ఇచ్చే పింఛన్ల సొమ్మును నొక్కేసి డ్యాన్సులు వేస్తున్నాడు"

### జగన్ వస్తే అమరావతి-పోలవరం ఆగిపోతాయని నాడే చెప్పా

ఇంతకుముందే చెప్పాను జగన్మోహన్ రెడ్డి వస్తే పోలవరం ఆగిపోతుంది అమరావతి నిలిచిపోతుందని. పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు. అమరావతిని చెరబట్టాడు. దీనివల్ల రాష్ట్ర సంపద నాశనమైంది. అన్ని అరిష్టాలకు కారణం ఈ ముఖ్యమంత్రి వైసీపీ నాయకులు చేసిన తప్పుడు పనులే," తెలుగుదేశం-జనసేన సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం. గుడివాడ అదిరింది వైఎస్సార్ కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఈ రోజు నుంచి 83 రోజులు ఏ ఒక్క కార్యకర్త విశ్రమించవద్దు. గెలుపు ధీమాతో అశ్రద్ధ చేస్తే చాలా ప్రమాదం. 83 రోజులు మీరంతా సైకిలెక్కి, తెలుగుదేశం-జనసేన జెండాలు కట్టుకొని ఇంటింటికీ తిరగండి. ప్రజల్ని చైతన్యం చేయండన్నారు చంద్రబాబు.

## ఆకాశాన్నంటుతున్న

# బియ్యం ధరలు

### కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న మిల్లర్లు

- రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లర్ల చేతివాటం కిలో రూ.65 పైనే
- మరింత పెరిగే ఛాన్స్ కాంగ్రెస్ సర్కారు మీద బురద చల్లేందుకు యత్నిస్తున్న మిల్లర్లు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టక ముందు కిలో రూ.45 మాత్రమే ఉండేది. అదే బియ్యం ఇప్పుడు సగటున కిలో రూ.65కి చేరింది. కిలోకు రూ.18 చొప్పున (38%) వరకు భారీగా పెంచారు దానితో ప్రజలు బియ్యం ధర వింటేనే చాలు హడలెత్తిపోతున్నారు. కొంతమంది అవినీతిపరులు ఏకమై మాఫియాగా మారి బియ్యం ధరలు పెంచుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించలని ప్రజలు కోరుతున్నారు.

### లబోదిబోమంటున్న పేదలు, మధ్యతరగతి ప్రజలు..

భారతదేశంలో ఏడాదికి తలసరి బియ్యం వినియోగం 102 కిలోలు కాగా ఒక్కొక్కరిపై బియ్యం రూపంలోనే దాదాపుగా రూ.1,800 పైగా ఖర్చు పెరిగింది. కుటుంబంలో నలుగురు సభ్యులుంటే రూ.7200 పెరిగినట్లే. దీంతో వినియోగదారులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు.

### కిలో రూ.68పైపైకి..

మహానగరం హైదరాబాద్ వ్యాప్తంగా నాణ్యమైన సన్నబియ్యం ధర కిలో రూ.68కు పైకి పెరిగింది. ఇక మిగతా పట్టణాలు, నగరాల్లోనూ కిలో రూ.65 పైమాటే. పెద్ద పెద్ద మాల్స్‌లో దాదాపుగా రూ.78 వరకు విక్రయిస్తున్నారు. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రేట్లు పెంచుకుంటూ పోతూనే ఉన్నారు ఎక్కడ నియంత్రణ లేకపోవడంతో రేట్ల పెరుగుదలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. కొంతమంది అక్రమార్కులుభారీ ఎత్తున ధాన్యాన్ని నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తూ కృత్రిమ రేట్లతో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకు మిల్లర్లు యత్నిస్తుండటం గమనార్హం. ఓ వైపు కేంద్రం భారత్ బియ్యం పేరుతో కిలో రూ.25 చొప్పున మార్కెట్లోకి బియ్యాన్ని తీసుకొస్తున్నా మరోవైపు మిల్లర్లు బియ్యం ధరలను కృత్రిమంగా సృష్టిస్తున్నారు. ధాన్యం ధరలు పెరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్న సాకును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రైస్ మిల్స్, మిల్లర్లు కుట్రపన్నుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో 2019 నుంచి తెలంగాణలో వరి సాగు భారీగా పెరిగింది. 2023-24 ఖరీఫ్ సీజన్'లో 65 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. ఈ మేరకు తెలంగాణలో 130 శాతం వరి సాగు జరిగింది సరికొత్త రికార్డు నమోదైంది.

### కొత్త బియ్యం వచ్చినా రేటు తగ్గలేదు..

ఏటా మామూలుగా కొత్త బియ్యం అన్నదాత చేతికొచ్చే సమయంలో బియ్యం ధరలు తగ్గుతాయి. కానీ ఈ ఏడాది ఖరీఫ్ పంట చేతికి అందుతున్నప్పటికీ బియ్యం ధరల్లో ఏమాత్రం తగ్గుదల లేదు. ఈ ధరలు మరింత పెరగొచ్చని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

### అధిక ధరలపై నియంత్రణ, తనిఖీలకు వేళాయే..

నిత్యావసరాల ధరలను ముఖ్యంగా బియ్యం రేట్లను నియంత్రణ లేకుండా మిల్లర్లు ఏడాపెడా పెంచేస్తున్నారు. ప్రజల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. మరోవైపు గత సర్కారు మిల్లర్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. ఒక్కో రైస్ బ్యాగ్ 26 కిలోలు ఒక్కోటి ఎంతకైనా అమ్ముకోండి, అన్న చందంగా తయారైంది. ఫలితంగా సన్నబియ్యం కొనలేక అధిక రేట్లకు ప్రజలు నష్టపోతున్నారు.గత పది రోజుల్లోనే క్వింటాకు రూ.600 నుంచి రూ.800 పెరగడం పట్ల వినియోగదారులు బెంబెలెత్తిపోతున్నారు. సోనామసూరి, బీపీటీ బియ్యం ధర రూ.6,500 పైగా పలుకుతోంది. జైశ్రీరాం, హెచ్ఎంటీ వంటి రకాలైతే రూ.7 వేల వరకు పలుకుతుండటం గమనార్హం.జైశ్రీరాం పాత రకం బియ్యానికి 26 కిలోలకు రూ.2 వేలకు చేరింది. ఇక క్వింటాలుకు జైశ్రీరాం పాత రకం బియ్యానికి రూ.8 వేలకు చేరింది. దీంతో బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. బియ్యం పెరుగుతాయని ఊహించిన వ్యాపారులు రైతుల నుంచి ఇప్పటికే సన్నవడ్లను దాదాపుగా కొనుగోలు చేసేశారు. వాటిని బియ్యంగా మార్చి ధరలు పెరిగినప్పుడు అమ్ముకుంటున్నారు. రాష్ట్రంలోని చాలా చోట్ల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. దీంతో ఎన్ ఫోర్స్ మెంట్, సివిల్ సప్లైస్, ఎస్ఓటీ పోలీసులు, విజిలెన్స్ అధికారులు గోదాములపై దాడులు చేసేందుకు రెడీ అవుతున్నారు.

#### పెరిగిన బియ్యం ధరలివే

జై శ్రీరామ్ - రూ.7,800
హెచ్ఎంటీ (పాతవి) - రూ.7,400
కొత్తవి రూ.6,500 - 7,200
బీపీటీ, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనాలను రూ. 5,700 - 6,500 దొడ్డు బియ్యం క్వింటాల్ రూ.4,500

## 2028 కల్లా భారత్ స్పేస్ స్టేషన్

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి




**చండీగఢ్ (ప్రశ్న న్యూస్):** భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటుపై ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ కీలక విషయం వెల్లడించారు. భారత స్పేస్ స్టేషన్ ప్రాథమిక వెర్షన్ 2028లో నింగిలోకి వెళుతుందని తెలిపారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం సందర్భంగా సోమనాథ్ మాట్లాడారు. 'భారత్ స్పేస్ స్టేషన్‌కు సంబంధించి వచ్చే ఏడాదికల్లా తొలి రౌండ్ పరీక్షలు నిర్వహిస్తాం. స్పేస్ స్టేషన్ బేసిక్ మోడల్‌ను 2028లో కక్ష్యలోకి పంపి 2035కల్లా దానికి పూర్తిస్థాయి రూపు తీసుకువస్తాం. స్పేస్ స్టేషన్ క్రూ కమాండ్ మాడ్యూల్, నివాస మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్, డాకింగ్ పోర్ట్ అనే విభాగాలు కలిగి ఉంటుంది. ఈ మొత్తం స్టేషన్ 25 టన్నుల బరువు ఉంటుంది. అవసరమైతే తర్వాత దీనిని విస్తరిస్తాం. స్పేస్ స్టేషన్ ద్వారా మైక్రో గ్రావిటీ పరిశోధనలు చేస్తాం' అని సోమనాథ్ తెలిపారు. కాగా, ఇప్పటివరకు నింగిలో అంతర్జాతీయ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్) మాత్రమే ఉంది. దీనిని అమెరికా, కెనడా, జపాన్, యూరప్ సంయుక్తంగా నిర్మించాయి. 1984నుంచి 1993 మధ్య ఐఎస్ఎస్‌ను డిజైన్ చేశారు.

## వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు గర్వకారణం

- అమెరికాకు నేరుగా విమానాలు నడపాలి
- జ్యోతిరాదిత్యకు మంత్రి కోమటిరెడ్డి వినతి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 'వింగ్స్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమవనున్న నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి యూఎస్ఏకు నేరుగా వారంలో కనీసం మూడుసార్లు విమానం వేయాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామన్నారు. ఎయిర్ అంబులెన్స్‌లు ఎక్కువగా హైదరాబాద్‌కు వస్తున్నాయని, డ్రోన్ పైలెట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, అత్యవసరాలకు, శాంతిభద్రతల కోసం డ్రోన్లు వినియోగిస్తున్నా మని, రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందని, ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నుంచి హైద్రాబాద్ మహానగరంలో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' మొదలు అయ్యింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 తో పాటు అనేక విమానాలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈనెల 21వ తేదీ వరకు జరిగే ఈవెంట్‌లో దేశ విదేశాలకు చెందిన ఏరోప్లేన్స్ కనువిందు చేస్తాయి. ఈ ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588